
7th ANNIVERSARY CELEBRATIONS

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


DOWNLOAD APP
విశ్వంవాయిస్

DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్
ముఖ్య విశేషాలు:
* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక :287 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ బుధవారం 5 జూన్ 2024 పేజీల : 12 వెల : 2/-







# వార్ వన్ సైడ్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** హోరాహోరీగా సాగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు సంబంధించిన స్పష్టత వచ్చేసింది. మొత్తంగా ఒకట్రెండు స్థానాల్లో తప్పించి.. ఇప్పుడున్న ఫలితాలే కన్ఫర్మ్ అయ్యే వీలుంది. మధ్యాహ్నం 2 గంటలు దాటటం.. దాదాపుగా అన్ని నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చివరి దశకు చేరుకున్న పరిస్థితి. దీంతో.. ఇప్పటికే వెల్లడైన అధిక్యతలు గెలుపుగా మారటం ఖాయమని చెప్పాలి. తాజా ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి చంద్రసేన (కూటమి మద్దతుదారులు పెట్టుకున్న ముద్దుపేరు) ఊచకోతకు అధికార వైసీపీ విలవిలాడిన పరిస్థితి. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలున్న ఆంధ్రప్రదేశ్ లో మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వేళకు వైసీపీ 13 స్థానాల్లో మాత్రమే అధిక్యతను ప్రదర్శిస్తుండగా.. మిగిలిన 162 స్థానాల్లో కూటమి దూసుకెళుతోంది. ఇంత రికార్డు విజయం ఎలా సాధ్యమైంది? అన్న ప్రశ్న వేసుకుంటే.. జిల్లాలకు జిల్లాల చొప్పున కూటమి ఖాతాలో పడటమే దీనికి కారణంగా చెప్పాలి. పాత జిల్లాల (ఉమ్మడి జిల్లాలు) లెక్క చూస్తే.. తాజా విజయం ఎంత పెద్దదన్న విషయం ఇట్టే అర్థమవుతుంది. చంద్రసేన క్లీన్ స్వీప్ చేసిన జిల్లాల విషయానికి వస్తే (బ్రాకెట్లో ఉన్న సంఖ్య జిల్లాలోని మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు) ఉమ్మడి జిల్లాలు మొత్తం 13 ఉన్నాయి. వాటిల్లో క్లీన్ స్వీప్ చేసిన జిల్లాలు ఆరు. అంటే.. 45 శాతం జిల్లాల్లో వైసీపీ ఖాతా కూడా ఓపెన్ చేయలేని పరిస్థితి. అన్నింటికంటే ఆశ్చర్యకరమైన పరిస్థితి ఏమంటే.. వైసీపీకి పట్టు ఉందని చెప్పే నెల్లూరులోనూ వైసీపీ అభ్యర్థి ఒక్కరు కూడా గెలవకపోవటం చూస్తే చంద్రసేన ఎన్నికల ఊచకోత ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. క్రిష్ణా (16) గుంటూరు (17) తూర్పుగోదావరి (19) విజయనగరం (9) శ్రీకాకుళం (10) నెల్లూరు (10) ఒక్క స్థానం మిస్ అయిన జిల్లాలు పశ్చిమగోదావరి జిల్లా (15) కర్నూలు (14) ప్రకాశం (12) ఈ జిల్లాల్లో కర్నూలు.. ప్రకాశం జిల్లాలు వైసీపీ అధిక్యతలో ఉండేవి. అలాంటి ఈ రెండు మిగతా 2లో


**చంద్రసేన సునామీ దెబ్బకు జిల్లాలకు జిల్లాలే మటాష్**

**164 ఎమ్మెల్యేలు, 21 ఎంపీలు కూటమి కైవసం**

**100శాతం స్ట్రైక్ రేట్‌తో జనసేన రికార్డు**

**దారుణాతిదారుణంగా పతనంతో ప్రతిపక్షానికి నోచుకోని వైసీపీ**

## బాబు పవన్ హ్యాండ్ ఇస్తే మోడీ ప్రధాని కాలేరు !



**న్యూఢిల్లీ :** దేశంలో మూడోసారి ప్రధాని కావాలని తొలి ప్రధాని పండిట్ నెహ్రూ రికార్డుని సమం చేయాలని ఆ మీదట పదిహేనేళ్ళ పాటు సుదీర్ఘంగా పాలించి అరుదైన రికార్డుని అందుకోవాలని నరేంద్ర మోడీ చాలా ఉబలాట పడ్డారు. కానీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి తేడా కొట్టాయి. ముఖ్యంగా అతి పెద్ద స్టేట్ అయిన యూపీలో బీజేపీకి దాదాపుగా సగానికి సగం సీట్లు తగ్గాయి. అలాగే గతసారి పశ్చిన బెంగాల్ లో 22 ఎంపీ సీట్లు బీజేపీ గెలిస్తే ఈసారి 12కే పరిమితం కావాల్సి వచ్చింది. అంటే ఇక్కడ పది సీట్లు తగ్గాయి. అలాగే మహారాష్ట్రలో బీజేపీ శివసేన కాంబో ఆనాడు మెజారిటీ సీట్లు కొల్లగొడితే ఈసారి శివసేన ఎన్సీపీ చీలిక పార్టీలు మిగతా 2లో


## కేరళలో 'బోణీ'కొట్టిన బీజేపీ !



**తిరువనంతపురం :** కేరళలో బీజేపీ తొలిసారి బోణీ కొట్టింది. ప్రముఖ నటుడు సురేష్ గోపి కేరళలోని త్రిసూర్ లోక్ సభ స్థానం నుండి 73,120 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించాడు. సురేష్ గోపి 3,96,881 సాధించగా, సీపీఐ అభ్యర్థికి 3,23,761 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మురళీధరన్ 3,15,546 ఓట్లు సాధించారు. ఈ విజయంతో కేరళ బీజేపీ వర్గాలలో ఉత్సాహం నెలకొంది. ఇక తిరువనంతపురం లోక్ సభ స్థానంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఉత్కంఠ పోరు నడుస్తున్నది. ఇక్కడ ఫలితం రౌండ్ రౌండ్ కు మారుతున్నది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ 3,08,640 ఓట్లు సాధించి 4663 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. బీజేపీ అభ్యర్థి రాజీవ్ చంద్రశేఖర్ 3,03,977 ఓట్లు సాధించాడు. ఇక రాష్ట్రంలోని మిగతా 2లో

### ఫలితాల ప్రభావం..


## రూ.35 లక్షల కోట్లు ఆవిరి



**న్యూఢిల్లీ :** మోడీ మేజిక్ విలువ ఎంతన్న విషయాన్ని స్టాక్ మార్కెట్ చెప్పకనే చెప్పేసింది. ఎగ్జిట్ పోల్స్ లో మోడీ అండ్ కో దూసుకెళతారని.. ఎన్డీయే కూటమికి సింపుల్ గా 370 సీట్లను సాధిస్తుందన్న అంచనాలకు భిన్నంగా ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న వేళ.. స్టాక్ మార్కెట్ లో బ్లడ్ బాత్ చోటు చేసుకుంది. ఇటీవల కాలంలో ఎప్పుడూ లేనంత భారీ త్రోటుపాటుకు గురైంది స్టాక్ మార్కెట్. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. మోడీ సర్కారు కేంద్రంలో ఏర్పాటు చేయటానికి ఎలాంటి ఇబ్బంది లేనప్పటికీ.. బీజేపీకి సొంత బలం భారీగా తగ్గినట్లుగా వెల్లడైన ఫలితాలతో పరిస్థితి దారుణంగా తయారైంది. ఎన్నికల ఫలితాలు మొదలైనప్పటి నుంచి కాంగ్రెస్ పుంజుకుందన్నట్లుగా వస్తున్న ఫలితాలు స్టాక్ మార్కెట్ ను దారుణంగా దెబ్బ తీశాయి. లోక్ సభలో మొత్తం 543 సీట్లకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి అవసరమైన బలం 272 స్థానాలు. అయితే.. ఎన్డీయే కూటమి ఇప్పటివరకు 286 స్థానాల్ని సొంతం చేసుకుంది. అంటే.. ప్రభుత్వ ఏర్పాటుకు ఎలాంటి ఇబ్బంది లేదన్నమాట. కానీ.. సమస్య మొత్తం ఎక్కడ ఉందంటే.. బీజేపీ తనకు తానుగా సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి లేదు. ఎందుకంటే.. ఇప్పటివరకు ఆ పార్టీకి 243 స్థానాల్లోనే అధిక్యత ఉంది. అంటే.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే మిత్రుల సహకారం తప్పనిసరి. గడిచిన పదేళ్లలో ఏ రోజు కూడా కేంద్రంలోని మోడీ సర్కారుకు అంకెలాట తెలీదు. కానీ.. ఇప్పుడు అసలుసిసలు అంకెలతో రాజకీయ క్రీడకు తెర లేవనుంది. ఇదే.. స్టాక్ మార్కెట్ తీవ్రమైన కుదుపునకు గురయ్యేలా చేసింది. ఈ పతనం మరికొంతకాలం కొనసాగే పరిస్థితి. కేంద్రంలో కూటమి ప్రభుత్వంలో ఎలాంటి లుకలుకలు లేవని.. అందరూ మోడీకి కంకణబద్ధులుగా ఉంటారన్న నమ్మకం కలిగే వరకు స్టాక్ మార్కెట్ సజావుగా సాగే పరిస్థితి లేదని చెప్పాలి. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మంగళవారం స్టాక్ మార్కెట్ లో బ్లడ్ బాత్ చోటు చేసుకుంది. మధ్యాహ్న సమయానికి మదుపర్ల సొమ్ము దాదాపు రూ. 35 లక్షల కోట్లు మిగతా 2లో


### యూపీలో మోదీ-యోగీ

## మ్యాజిక్ ఏదీ ?



**ఉత్తర ప్రదేశ్ :** దేశంలో అతి పెద్ద రాష్ట్రం ఉత్తర ప్రదేశ్. అక్కడ ఎనభై ఎంపీ సీట్లు ఉన్నాయి. దేశంలో ఉన్న మొత్తం ఎంపీ సీట్లలో ఆరవ వంతు అన్న మాట. అంటే 15 శాతానికి పైగా ఎంపీల షేర్ మొత్తం పార్లమెంట్ లో యూపీదే. అలాంటి యూపీ 2014, 2019లలో బీజేపీని నెత్తికెత్తుకుంది. రెండు సార్లు బ్రహ్మాండమైన మెజారిటీని బీజేపీకి ఇచ్చింది. 2014లో 70కి పైగా ఎంపీలను బీజేపీ గెలిస్తే 2019 నాటికి 62 దాకా గెలుచుకున్నారు. 2024 కి వచ్చేసరికి ఆ సంఖ్య కాస్తా కేవలం 345కి పడిపోయింది. అంటే సగానికి సగం అన్న మాట. మరి అక్కడ బీజేపీ విజయాన్ని ఎవరు అడ్డుకున్నారు అంటే సమాజ్ వాదీ పార్టీ అని చెప్పాలి. ఆ పార్టీకి 2019 ఎన్నికల్లో తక్కువ సీట్లే దక్కాయి. కానీ ఈసారి ఏకంగా 34 సీట్ల దాకా తెచ్చుకునేలా ఉంది. ఒక దశలో బీజేపీ కంటే ముందుకు కూడా దూసుకుని వచ్చేలా ఫలితాల సరళి ఉంది. దీనిని బట్టి చూస్తే యూపీలో బీజేపీ ప్రాభవం మెల్లగా సడలిపోతోంది మిగతా 2లో

## కుప్పం ఎప్పటికీ బాబు సొంతం



**కుప్పం, విశ్వంవాయిస్ న్యూస్ :** కుప్పం కోటను కూల్చడం ఎవరి వల్లా కాదు అని టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి రుజువు చేశారు. కుప్పంలో గత ఎన్నిలలో 30 వేల ఓట్ల తేడాతో గెలిచిన చంద్రబాబు ఈసారి మాత్రం 48 వేల 184 ఓట్ల తేడాతో గెలిచి విక్టరీ సింబల్ చూపించారు. కుప్పం లో బాబు గెలుపు ఇది వరసగా ఎనిమిదోసారి. కుప్పం నుంచి ఆయన 1989లో తొలిసారి పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత 1994, 1999, 2004, 2009, 2014, 2019లలో కూడా మంచి విజయాలు అందుకున్నారు. ఈసారి గెలుపుతో బాబు తనకు ఎదురు లేదు అనిపించుకున్నారు. నిజానికి కుప్పంలో బాబు గెలుపునకు అంతటి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం అయితే లేదు. ఎందుకంటే అది ఆయనకు పెట్టని కోట. కానీ 2019 తరువాత

## బాలయ్య అల్లుళ్ళు... లక్షల మెజారిటీలు !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏ మామకు అయినా ఇంతకంటే గర్వం గౌరవం ఏమి ఉంటుంది అన్నది కదా ఆలోచించాల్సింది. సినీ నటుడు బాలయ్యకు ఇద్దరు అల్లుళ్ళు. పెద్దల్లుడు నారా లోకేష్ మంగళగిరిలో దాదాపుగా లక్షకు దగ్గరగా అంటే 91 వేలని మించి మెజారిటీ సాధించి గెలిచారు. అది నిజంగా బాలయ్యకు ఒక ఉత్సాహమే. ఇపుడు చిన్నల్లుడు శ్రీ భరత్ విశాఖ నుంచి నాలుగు లక్షల ఓట్ల భారీ మెజారిటీతో సీటుని సొంతం చేసుకున్నారు. దాంతో మామ ఉత్సాహం రెట్టింపు అయింది అని అంటున్నారు. ఏపీలో ఫలితాలు అన్నీ టీడీపీ కూటమిని అనుకూలంగా వచ్చాయి. పోటీకి నిలబడడమే చాలు గెలవడం అన్నది ఖాయంగా చేసేశారు. జస్ట్ పది సీట్లు తప్ప అన్నీ కూటమి మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## వార్ వన్‌సైడ్

జిల్లాల్లో వైసీపీ అధిక్యంలో ఉన్న స్థానాలు కేవలం రెండు మాత్రమే. రెండేసి స్థానాల చొప్పున అధిక్యం లేని జిల్లాలు విశాఖపట్నం (15) అనంతపురం (14) ఈ రెండు జిల్లాలు సంప్రదాయబద్ధంగా కూటమికి అనుకూలం. అయితే.. గత ఎన్నికల్లో వైసీపీ తన అధిక్యతను ప్రదర్శించింది. తాజా ఎన్నికల్లో మొత్తం 29 స్థానాల్లో నాలుగు స్థానాల్లో మాత్రమే అధిక్యతను ప్రదర్శిస్తున్న పరిస్థితి. మూడేసి స్థానాలు మిస్ అయిన జిల్లా చిత్తూరు (14) ఈ జిల్లాలో వైసీపీ.. టీడీపీ కూటమి అధిక్యత పోటాపోటీగా ఉంటుంది. అలాంటి జిల్లాలో వైసీపీ కేవలం మూడు స్థానాల్లో మాత్రమే తన అధిక్యతను నిలుపుకుంది. కంచుకోటలో నాలుగు స్థానాలే కడప (10) వైసీపీ ఘోర పరాజయం ఎంతన్న విషయాన్ని ఉమ్మడి కడప జిల్లాలో వచ్చిన ఫలితం చెప్పేస్తుంది. వైఎస్ కుటుంబానికి ఈ జిల్లా కంచుకోటగా చెబుతారు. అలాంటి ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 10 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటే అందులో నాలుగు స్థానాల్లో మాత్రమే వైసీపీ అధిక్యతను ప్రదర్శిస్తోంది. ఆ నాలుగు స్థానాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పోటీ చేసిన పులివెందుల నియోజకవర్గం ఉంది. ఆయన్ను మినహాయిస్తే ఆ పార్టీ అధిక్యంలో ఉన్నది మూడు చోట్లనే. ఉమ్మడి కడప జిల్లాలో వైసీపీ అధిక్యతను ప్రదర్శిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాలు చూస్తే.. పులివెందుల, బద్వేలు, రాజంపేట, రాయచోటి.

**హ్యాట్రిక్ వీరులు.. టీడీపీకి విధేయులు!**

టీడీపీ ఏపీలో ఈవీఎంల కుంభస్థలం భేదించింది. ఏకంగా ఓట్ల వరద పారించింది. నైరుతిలో వర్షాలు ఇంకా ప్రారంభం కాకుండానే.. దీనికి సంకేతమా అన్నట్టుగా.. ఏపీలో ఓట్ల కుంభవృష్టి కురిసింది. అయితే.. ఈక్రమంలో అనేక సంచనాలు చోటు చేసుకున్నా యి. ఏడు సార్లు గెలిచిన వారు.. తొమ్మిదిసార్లు గెలిచిన చంద్రబాబుతోపాటు.. వరుసగా మూడు సార్లు హ్యాట్రిక్ కొట్టిన నాయకులు కూడా నాయకులు. అదేసమయంలో తొలిదశలోనే పోటీ చేసి విజయం దక్కించుకున్న వారు కూడా ఉన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి విజయం దక్కించుకున్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఏకంగా 7 సార్లు విజయం దక్కించుకున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఆయన టీడీపీ టికెట్‌పైనే మధ్యలో ఓడినా.. 7 సార్లు విజయం సాధించారు. ఇక, నర్సీపట్నం నుంచి పోటీచేసి.. మధ్యలో ఓడినా.. అయ్యన్న పాత్రుడు కూడా.. ఏడుసార్లు విజయం దక్కించుకున్నారు. అదేవిధంగా తాజాగా ఎన్నికల్లో పలువురు హ్యాట్రిక్ కొట్టారు. వీరిలో ఏలూరి సాంబశివరావు.. పరుచూరు నియోజకవర్గం నుంచి వరుస విజయం అందుకున్నారు. ప్రజానేతగా గుర్తింపు పొందారు. గొట్టిపాటి రవికుమార్.. అద్దంకి నుంచి మూడోసారి గెలుపు గుర్రం ఎక్కారు. 2014లో వైసీపీ, 2019, తాజా ఎన్నికల్లో టీడీపీ తరఫున ఆయన విజయం దక్కించుకున్నారు. ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు కూడా వరుసగా మూడో సారి విజయం దక్కించుకున్నారు. 2014లో తొలిసారి టెక్కలి నుంచి పోటీ చేసిన ఆయన 2019, 2024 ఎన్నికల్లోనూ విజయం దక్కించుకున్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి పోటీ చేసిన బెందాళం అశోక్ కూడా..వరుసగా విజయం సాధించారు. అన్నగారి కుమారుడు.. నటసింహం నందమూరి బాలయ్య వరుసగా హిందూపురం నుంచిమూడోసారి విజయం దక్కించుకున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు నుంచి వరుసగా నిమ్మల రామానాయుడు మూడోసారి గెలుపు గుర్రం ఎక్కారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని పెద్దాపురం నియోజకవర్గంలో నిమ్మకాయల చినరాజప్ప వరుసగా మూడోసారి గెలుపు గుర్రం ఎక్కారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి గద్దె రామ్మోహన్ 2014 నుంచి వరుస విజయాలు అందుకున్నా రు. గతంలో గన్నవరం ఎంపీగా కూడా గెలిచారు. రేపల్లె నియోజకవర్గం నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన అనగాని సత్యప్రసాద్ కూడా వరుస విజయాలు అందుకున్నారు. ఇక, తాజా ఎన్నికల్లో తొలిసారి పోటీ చేసిన గొట్టిపాటి లక్ష్మి దర్శి నుంచి విజయం సాధించారు. పిడుగురాళ్ల మాధవి గుంటూరువెస్ట్ నుంచి టీడీపీ తరఫున గెలుపు గుర్రం ఎక్కారు.

**సంబరాల్లో అన్నా లెజినోవా, అకీరా !**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ–జనసేన కూటమి మెజారిటీ స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతూ ప్రభుత్వ ఏర్పాటు దిశగా ముందుకెళ్తున్న విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ–జనసేన కూటమి మెజారిటీ స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతూ ప్రభుత్వ ఏర్పాటు దిశగా ముందుకెళ్తున్న విషయం తెలిసిందే. కాగా పవర్ స్టార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి 70,354 ఓట్ల భారీ మెజారిటీతో విజయ ఢంకా మోగించడంతో అభిమానులతోపాటు జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబురాల్లో మునిగితేలిపోతున్నారు. మరోవైపు జనసేన పోటీలో నిలిచిన 21 అసెంబ్లీ స్థానాలతోపాటు రెండు లోక్‌సభ స్థానాల్లో గెలుపు దిశగా ముందుకెళ్తుండటంతో జూబ్లీహిల్స్‌లోని పవన్ కల్యాణ్ ఇంటి వద్ద పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా, కుమారుడు అకీరా నందన్ కార్యకర్తలతో కలిసి సంబురాలు జరుపుకుంటున్నారు. తాజా గెలుపుతో ఏపీలో రెండో అతిపెద్ద పార్టీగా జనసేన మారనుంది.

**రుషికొండపై ఎగిరిన టీడీపీ జెండా**

విశాఖకు మణిమకుటంగా ఉన్న రుషికొండకు వైసీపీ నేతలు గుండు కొట్టిన సంగతి తెలిసిందే. ఐదేళ్లుగా ఇక్కడ ప్రభుత్వ భవనాల నిర్మాణాలు అంటూ వైసీపీ నేతలను మినహా ఏ ఒక్కరినీ ఇక్కడకు రానివ్వలేదు. రహస్యంగా అక్కడ చేపట్టిన టూరిజం శాఖకు చెందిన బిల్డింగుల నుంచే జగన్ పాలన కూడా మొదలుబెడతారని ప్రచారం కూడా చేశారు. కట్ చేస్తే ఇపుడు వైసీపీ ఘోర పరాజయం పాలు కావడంతో తాజాగా తెలుగు తమ్ముళ్లు రుషికొండలోని ఆ బిల్డింగులపైకి ఎక్కి టీడీపీ జెండాను రెపరెపలాడించారు. టీడీపీ కూటమి అఖండ విజయంతో ఫుల్ జోష్ లో ఉన్న టీడీపీ కార్యకర్తలు విశాఖకు మణిహారంగా మారిన ప్రకృతి సిద్ధి రుషికొండపై పసుపు జెండా ఊపి తమ గెలుపును సెలబ్రేట్ చేసుకున్నారు. అక్కడ పసుపు స్మోక్ వదిలి విజయాన్ని ఆస్వాదించారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. రుషికొండపై జగన్ పాలన మొదలుబెట్టాలని, అక్కడ సీఎం క్యాంపు ఆఫీసు తదితరాలను వైసీపీ నేతలు నిర్మించారు. అయితే, ఆ ఆశలు గల్లంతయ్యాయి. దీంతో, వందల కోట్ల ప్రజాధనం ఖర్చుపెట్టి నిర్మించిన రుషికొండపై టీడీపీ నేతలు జెండా ఎగుర వేశారు. ఆ నిర్మాణాల కోసం వందల కోట్లు ఖర్చు పెట్టిన వైసీపీ నేతలకు కొందరు ఉన్నతాధికారులు కూడా సహకరించి అత్యుత్సాహం చూపారని, కోర్టును కూడా తప్పుదోవ పట్టించారనే ఆరోపణలున్నాయి. ఇక, విశాఖ నగరానికే శోభాయమానమైన రుషికొండ సముద్ర తీరానికి ఆనుకొని ఎంతో సుందరంగా కనిపిస్తుంటుంది. కానీ, వైసీపీ పాలనలో గుండు కొట్టించుకున్న 'రుషికొండ' దయనీయ స్థితి చూసి ప్రకృతి ప్రేమికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విమాన ప్రయాణికులు కూడా ఈ ప్రాంతాన్ని తిలకిస్తూ విశాఖ సొబగులకు ముగ్ధులవుతారు. పర్యాటక పునరుద్ధరణ ప్రాజెక్టు అంటూ కొండ చుట్టూ తవ్వేసి పైభాగం వదిలారు. దీంతో రుషికొండకు గుండు కొట్టినట్లుగా మారి కళా విహీనంగా కనిస్తోంది.

**జగన్ ఇక మాజీ సీఎం !**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అంతా రాస్తున్నారు. చూస్తున్నారు వింటున్నారు. ఇదంతా గత అయిదేళ్ళుగా సాగిన వ్యవహారం. అటువంటి జగన్ ఇపుడు మాజీ సీఎం అవుతున్నారు. ఆయన ఈ రోజు దాకా ఎన్నికల కోడ్ ఉన్నా ముఖ్యమంతే. అయితే ఇపుడు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి. అంటే కేర్ టేకర్ సీఎం అన్న మాట. జూన్ 4న విడుదల అయిన ఎన్నికల ఫలితాలలో వైసీపీ ఘోరంగా ఓటమి పాలు అయింది. కేవలం పది అసెంబ్లీ సీట్లను మాత్రమే సాధించింది. దాంతో జగన్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన మంగళవారం సాయంత్రం రాజ్ భవన్ కి వెళ్ళి తన రాజీనామాను గవర్నర్ అబ్దుల్ నజెర్ కి అందచేశారు. ఆ రాజీనామాను వెంటనే గవర్నర్ అద్బుల్ నజీర్ ఆమోదించారు. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా జగన్ కొనసాగుతారు. ఈ నెల 9న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దాంతో జగన్ ఆ రోజు నుంచి మాజీ సీఎం గా మారుతారు. ఇక ఆయన పార్టీకి అసెంబ్లీలో విపక్ష హోదాకు సరిపడా సీట్లు రాలేదు. కేవలం పది మాత్రమే దక్కాయి. దాంతో జగన్ ప్రతిపక్ష నాయకుడిగానే సభలో ఉంటారు. అంటే ఆయనకు క్యాబినెట్ హోదా అయితే ఉండదు. ఇక అసెంబ్లీ మొత్తం అధికార టీడీపీ కూటమితో నిండిపోతుంది. ఇక వరుసక్రమం చూసుకుంటే 136 సీట్లతో టీడీపీ ఉంటే ఆ తరువాత స్థానంలో 21 సీట్లతో జనసేన ఉంటుంది, మిత్రపక్షంగా 8 సీట్లతో బీజేపీ ఉంటుంది. వైసీపీ ప్లేస్ అసెంబ్లీలో ఎక్కడ అంటే బీజేపీ కంటే ముందు అని మాత్రమే భావించాలి. ఇక అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షానికి మాట్లాడేందుకు ఎక్కువ చాన్స్ ఇస్తారు. అది కూడా మెంబర్స్ ని బట్టి కూడా ఇస్తారు. ఇపుడు ఆ ప్రధాన ప్రతిపక్ష హోదా లేదు, పైగా పది మందే కావడంతో అసెంబ్లీలో జగన్ కి మైక్ ఎలా ఇస్తారు ఆయనను ఎంతసేపు మాట్లాడిస్తారు అన్నది చూడాలి. అయితే మిగిలిన పక్షాలు మిత్రులు కాబట్టి ప్రతిపక్షంగా వైసీపీకే చాన్స్ ఇవ్వాలనుకుంటే మాత్రమే జగన్ కి అసెంబ్లీలో ఎక్కువగా అవకాశాలు లభిస్తాయి. ఒక మొత్తం టీడీపీ కూటమితో నిండిన అసెంబ్లీని జగన్ ఎలా ఫేస్ చేస్తారు అన్నది చూడాల్సి ఉంది.

## మోడీ ప్రధాని కాలేరు !

ఏమీ కాకుండా పోయాయి. బీజేపీకి ఈ విధంగా దెబ్బ గట్టిగా తగిలింది. ఈ మొత్తం వ్యవహారం చూస్తే 2019లో 304 సీట్లు సొంతంగా గెలుచుకున్న బీజేపీకి ఈసారి 238 సీట్లు మాత్రమే దక్కాయి. అంటే 66 సీట్లు భారీ కోతకు గురి అయ్యాయి. ఇక కేంద్రంలో అధికారంలోకి రావాలంటే మ్యాజిక్ ఫిగర్ 272 ఉంది. ఎన్డీయేలో పెద్ద పార్టీలు చూస్తే టీడీపీ 16 సీట్లతో ఉంది. ఆ తరువాత పదిహేను సీట్లతో జేడీయూ ఉంది. ఇక ఏపీ నుంచే జనసేన కూడా ఉంది. ఆ పార్టీకి రెండు సీట్లు ఉన్నాయి. ఇలా ఈ పార్టీలు కలుపుకుంటేనే మోడీ మూడోసారి ప్రధాని ముచ్చట తీరుతుంది. మరీ స్పష్టంగా చెప్పాలీ అంటే ఏపీ అతి కీలకం ఏకంగా 18 ఎంపీ సీట్లు పవన్ ప్లస్ బాబు వద్ద ఉన్నాయి. మరి మోడీని ప్రధాని చేసే విషయంలో ఈ బలం ఇస్తున్న ఈ రెండు పార్టీలు కేంద్రం నుంచి ఏపీకి ఏమి తీసుకుని వస్తారు అన్నది అందరికీ కలుగుతున్న ప్రశ్న. కేంద్రంలో గత రెండు విడతలుగా పూర్తి మెజారిటీతో బీజేపీ ఉంది. దాంతో ఏపీ నుంచి 22 మంది వైసీపీ ఎంపీలు ఉన్నా ఖాతరు చేసే స్థితి 2019లో లేదు. అలాగే 2014లో చంద్రబాబుకు 15 మంది ఎంపీలు ఉన్నా పట్టించుకోలేదు. కానీ ఇపుడు అలా కాదు, మోడీ ప్రధాని సీటుకే ఏపీ సీట్లు ఆక్సిజన్ గా మారుతున్నాయి. అవి లేకపోతే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే ఏర్పాటు కాదు. మరి అంతటి ప్రాణ వాయువుని బీజేపీకి అందిస్తున్న టీడీపీ జనసేనలు ఏపీకి పదేళ్ళుగా ఉన్న విభజన హామీలతో పాటు కేంద్రం నుంచి రావాల్సినవి సాధించుకుని వస్తారా అన్నదే చర్చ. ఈ విషయంలో చంద్రబాబు కానీ పవన్ కానీ బీజేపీ మెడలు వంచాల్సిన సమయం ఇదేనని అంటున్నారు. బీజేపీ ఇపుడే వంగుతుందని, ఆ పార్టీకి కండిషనల్ గానే సపోర్ట్ ఇవ్వాలని ఏపీ విభజన హామీలు నెరవేర్చేంతవరకూ ప్రభుత్వంలో కూడా చేరకుండా ఏపీ ప్రయోజనాలకు ఈ రెండు పార్టీలు కట్టుబడి ఉండాలని అంటున్నారు. ఆ విధంగా చేస్తేనే బీజేపీకి ఫికర్ ఉంటుందని ఏపీకి ఏమి చేయాలన్నా కమలం పార్టీ కదులుతుందని అంటున్నారు. నిజంగా కేంద్రంలో బీజేపీకి పూర్తి మెజారిటీ రాకపోవడం, ఏపీలోని ఎంపీల మీద ఆధారపడడం అన్నది రాష్ట్రానికే మేలు అంటున్నారు. అయితే దానిని సాధించే క్రమంలోనే బాబు పవన్ కచ్చితంగా ఉంటే ఏపీ ప్రజానీకం ఎప్పటికీ ఈ పార్టీలను మరచిపోదు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి చేస్తారో.

## కేరళలో 'బోణీ'కొట్టిన బీజేపీ !

పథనంతిట్ట, వడకర, అలప్పుజ, అలత్తూర్, అత్తింగల్, ఎర్నాకుళం, కాసర్ గోడ్, కొల్లం, కొట్టాయం, కొజికోడ్, మావెలిక్కర, పాలక్కడ్ లోక్ సభ స్థానాలలో భారతీయ జనతా పార్టీ గణనీయమైన ఓట్లు సాధించి మూడో స్థానంలో ఉండడం గమనార్హం.

## రూ.35 లక్షల కోట్లు ఆవిరి

ఆవిరైంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పటంతో రికార్డు స్థాయిలో భారీగా పడిపోయాయి. స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అత్యధికంగా ఒక రోజునష్టం మంగళవారం చోటు చేసుకుంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో రికార్డు స్థాయిలో సోమవారం ట్రేడింగ్ జరిగి.. లాభాలు మూట కట్టుకోగా.. తాజాగా సీన్ రివర్సు అయ్యింది. మధ్యాహ్న సమయానికి (12.45 గంటల వేళకు) నిఫ్టీ 1466పాయింట్లు నష్టపోగా.. సెన్సెక్స్ 4514 పాయింట్లు పడిపోయింది. మొత్తంగా నిఫ్టీ 21,790కు చేరితే.. సెన్సెక్స్ 71,890 వద్ద ఉంది. స్థిరమైన ప్రభుత్వం కేంద్రంలో కొలువు తీరుతుందన్న నమ్మకం కలిగే వరకు స్టాక్ మార్కెట్ లో అనిశ్చితి నెలకొని ఉంటుంది. బేర్ తాండవటం సాగనుంది. ఎన్డీయే కూటమి తిరిగి అధికారంలోకి వచ్చినా.. మిత్రుల మాటకు విలువ ఇవ్వటంతో పాటు.. వారు చెప్పింది వినాల్సిన పరిస్థితి ఎర్పడిందని చెప్పక తప్పదు.

# ఒడిశాలో కమల వికాసం..

## నవీన్ రికార్డుకు బ్రేక్



సార్వత్రిక ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో ఆసక్తికర ఫలితాలు వెల్లడవుతున్నాయి.

సార్వత్రిక ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో ఆసక్తికర ఫలితాలు వెల్లడవుతున్నాయి. ఇప్పటికే ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు విజయాన్ని సొంతం చేసుకునే దిశగా దూసుకెళుతోంది సైకిల్. మొత్తం 175 స్థానాల్లో చంద్రసేన (టీడీపీ, జనసేన, బీజేపీ)కు ఏకంగా 161 స్థానాల్లో విజయం సాధించగా.. అధికార వైసీపీకి కేవలం 14 స్థానాల్లో మాత్రమే అధిక్యత కొనసాగుతోంది. ఈ విషయాన్ని పక్కన పెడితే.. ఎంతోకాలంగా ఒడిశా మీద కన్నేసిన బీజేపీకి ఎట్టకేలకు ఆ రాష్ట్రంలో అధికారాన్ని సొంతం చేసుకునే దిశగా ఫలితాలు వెలువడుతున్నాయి. తాజాగా వెలువడుతున్న ఫలితాల్ని చూస్తే.. మరోసారి ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ చేతికి అధికార పగ్గాలు అందేట్లుగా కనిపించని పరిస్థితి. ఎందుకంటే.. ఈ రాష్ట్రంలో బీజేపీ దూసుకెళుతోంది. జాతీయ స్థాయిలో కాస్తంత నెమ్మదించిన కమలనాథులు ఒడిశాలో మాత్రం అందుకు భిన్నంగా తమ బలాన్ని చాటుతున్నారు. తాజా ఎన్నికల్లో నవీన్ పట్నాయక్ ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తే.. అది అరో దఫా అవుతుంది. దేశంలో ఇన్నిసార్లు సీఎంగా అధికారాన్ని సొంతం చేసుకున్న వారు ఎవరు లేరు. ఈ రికార్డు నవీన్ పేరు మీద నమోదు అవుతుందని భావించారు. కానీ.. .ఒడిశా ప్రజలు మాత్రం బీజేపీకి ఓటేశారు. ఇప్పటివరకు వెల్లడైన గణాంకాల ప్రకారం చూస్తే.. మొత్తం 147 స్థానాలకు పోలింగ్ జరగ్గా.. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అధికార బీజేపీ కేవలం 48సీట్లలోనే అధిక్యతను ప్రదర్శిస్తోంది. అదే సమయంలో కాంగ్రెస్ 13 చోట్ల అధిక్యంలో ఉండగా.. ఇతరులు ఐదు స్థానాల్లో గెలుపు దిశగా పయనిస్తున్నారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. బీజేపీ మాత్రం ఈ రాష్ట్రంలో దూసుకెళుతోంది. ఒడిశాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 74 స్థానాలు అవసరం. దానికి కాస్త ఎక్కువ స్థానాలు బీజేపీ సొంతమయ్యాయి. 2000 తర్వాత నుంచి గడిచిన రెండు దశాబ్దాలుగా నవీన్ సారథ్యంలోనే ఒడిశా ఉంది. దాదాపు 24 ఏళ్లకు ఒడిశాలో బీజేడీయేతర పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పాలి. నిజానికి ప్రధాని నరేంద్ర మోడీకి.. నవీన్ పట్నాయక్ కు మంచి స్నేహం ఉంది. కాకుంటే.. ఈసారి ఎన్నికల్లో మాత్రం ఇరువురి మధ్య దూరం పెరిగింది. అదే సమయంలో ప్రధాని మోడీతన ఎన్నికల ప్రచారంలో నవీన్ ఆరోగ్యం గురించి చేసిన వ్యాఖ్యలకు.. నవీన్ సైతం అంతే ఘాటుగా రియాక్టు అయ్యారు. మొత్తంగా నవీన్ చేతుల నుంచి ఒడిశా పగ్గాలు జారినట్లుగా చెప్పక తప్పదు.

## మ్యాజిక్ ఏదీ ?

అని అంటున్నారు. బీజేపీకి గుండె కాయ లాంటి రాష్ట్రం ఇలా హ్యాండ్ ఇవ్వడంతోనే ఆ పార్టీ ఇబ్బంది పడుతోంది అని కూడా అంటున్నారు. ఎడం చేత్తో అధికారాన్ని సులువుగా అందుకే దశ నుంచి ఈ రోజున బీజేపీ మ్యాజిక్ ఫిగర్ ని చేరుకోవడానికి నానా అవస్థలూ పడుతోంది. అంతే కాదు కాంగ్రెస్ కూడా యూపీలో బాగా పుంజుకుంది. ఇలా ఇండియా కూటమి అక్కడ పై చేయి సాధించడంతో మోడీ యోగీల మ్యాజిక్ ఏమి అయింది అన్న చర్చ ముందుకు వస్తోంది. కడపటి వార్తలు అందేసరికి కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అమేథీలో ఓటమిని మూటగట్టుకున్నారు. అక్కడ కాంగ్రెస్ కి వీర విధేయుడు అయిన కిశోర్ లాల్ శర్మ చేతిలో ఆమె పరాజయం పాలు చెందారు. ఆమె 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ఓడించి దేశమంతా తన వైపుచూసుకునేలా చేశారు. ఇపుడు ఆమె పరాజయం చెందడం ఆశ్చర్యంగానే ఉంది. అలాగే మరో బీజేపీ దిగ్గజ నేత మేనకాగాంధీ కూడా వెనకంజలో ఉన్నారు. ఇవన్నీ చూస్తూంటే యూపీలో కమలానికి ఎక్కడో మసకబారడం మొదలైంది అనీ అంటున్నారు. %యూశ్రీంశీ =ఘుం% – వైఎస్సార్ పోయి.. ఎన్టీఆర్ వచ్చే.. హెల్త్ వర్సిటీ పేరు మార్పు! యోగీ ఏమీ తక్కువ వారు కాదు, 2017, 2022లలో బీజేపీని యూపీలో వరసగా రెండు సార్లు గెలిపించడంతో సిద్ధహస్తుడుగా ఉన్నారు. ఆయన పాలనలో మెరుపులు అంటూ కూడా చెప్పుకున్నారు. ఆయన కూడా ప్రజాకర్షణలో ధీటైన వారుగా ఉన్నారు. ఇక రామ మందిరం అన్నది ఒక రకంగా బీజేపీకి కలసి వస్తుంది అనుకుంటే ఆ నియోజకవర్గంలోనే బీజేపీ ఓటమి పాలు అయింది. అయోధ్య ఉన్న ఫైజాబాద్ లోక్ సభ సీటులో బీజేపీ ఎస్పీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలు అయింది. ఓవరాల్ గా చూసుకుంటే యూపీలో మోడీ కానీ యోగీ కానీ మ్యాజిక్కులు ఏవీ పనిచేయలేదని అర్థం అవుతోంది అంటున్నారు. ఇది ఒక విధంగా బీజేపీ పొలిటికల్ కెరీర్ లో అతి పెద్ద దెబ్బ గానే అంతా చూస్తున్నారు.

## కుప్పం ఎప్పటికీ బాబు సొంతం

కుప్పం మీద వైసీపీ పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టడమే కాదు, ఈసారి బాబుని ఓడిస్తామని శపథం పట్టింది. లోకల్ బాడీ ఎన్నికల్లో వైసీపీ అధికారంలో ఉండడంతో కుప్పంలో కొంత కలసి వచ్చింది. అయితే అదే నిజమనుకుని ఇక బాబు పని సరి అని కుప్పంతో సహా అన్నీ మావే అంటూ వై నాట్ 175 అని వైసీపీ నేతలు ఆర్భాటపు ప్రకటనలు చేశారు. అయితే ఇక్కడ వారు మరచిన విషయం ఏమిటి అంటే బాబుకు కుప్పంతో ఉన్న ఎమోషనల్ బాండేజ్. కుప్పం ప్రజల గుండెలలో అది గూడు కట్టుకుని ఉంది. బాబు కుప్పం నుంచి గెలిచే ముఖ్యమంత్రిగా మూడు సార్లు అయ్యారు. ఇపుడు నాలుగవ సారి గెలిచి సీఎం పదవిని అధిష్టించబోతున్నారు. అలా తమ ఎమ్మెల్యే తాము ఓటు వేసిన నాయకుడు ముఖ్యమంత్రి అవుతారు అంటే ఎవరు ఓటేయకుండా ఉంటారు. పైగా బాబు అంటే ప్రేమతోనే అనేక ఎన్నికల్లో గెలిపించిన జనాలు ఒక్కసారి లోకల్ బాడీ ఎన్నికల తరువాత దూరం అవుతారని అనుకోవడమూ తప్పే అవుతుంది. ఏది ఏమైనా కుప్పంలో బాబు గెలుపుతో మరోసారి ఆయన తనదే కుప్పం అని చాటి చెప్పారు. ఎవరు దాని మీద కన్నేసినా అసలు కుదరదు అంతే అని ఒక సవాల్ కూడా విసిరారు అన్న మాట. సో కుప్పం నుంచి గెలిచిన బాబు మళ్లీ ఏపీ సీఎం అవుతున్నారు. ఈ అయిదేళ్లలో ఆయనకు లక్ కలిస్తే మరిన్ని అందలాలూ ఎక్కే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఏది ఏమైనా బాబు రాజకీయ చాణక్యుడే కాదు రాజకీయంగా దశమంతుడు కూడా అని అంటున్నారు.

**బాలయ్య అల్లుళ్ళు... లక్షల మెజారిటీలు !**

ఏ మామకు అయినా ఇంతకంటే గర్వం గౌరవం ఏమి ఉంటుంది అన్నది కదా ఆలోచించాల్సింది. సినీ నటుడు బాలయ్యకు ఇద్దరు అల్లుళ్ళు. పెద్దల్లుడు నారా లోకేష్ మంగళగిరిలో దాదాపుగా లక్షకు దగ్గరగా అంటే 91 వేలని మించి మెజారిటీ సాధించి గెలిచారు. అది నిజంగా బాలయ్యకు ఒక ఉత్సాహమే. ఇపుడు చిన్నల్లుడు శ్రీ భరత్ విశాఖ నుంచి నాలుగు లక్షల ఓట్ల భారీ మెజారిటీతో సీటుని సొంతం చేసుకున్నారు. దాంతో మామ ఉత్సాహం రెట్టింపు అయింది అని అంటున్నారు. ఏపీలో ఫలితాలు అన్నీ టీడీపీ కూటమిని అనుకూలంగా వచ్చాయి. పోటీకి నిలబడడమే చాలు గెలవడం అన్నది ఖాయంగా చేసేశారు. జస్ట్ పది సీట్లు తప్ప అన్నీ కూటమి పరమే అయ్యాయి. అలాంటి చారిత్రాత్మకమైన విజయంలో బాలయ్య అల్లుళ్ళు ఇద్దరూ ఉన్నారు. ఈ ఇద్దరు అల్లుళ్ళూ 2019 ఎన్నికల్లో పోటీ చేశారు. తొలిసారి ఎన్నికల్లో నిలబడితే ఓటమి చూసారు. మంత్రిగా ఉంటూ నారా లోకేష్ మంగళగిరిలో పోటీ చేస్తే అయిదు వేల ఓట్ల తేడతో ఓటమి పలకరించింది. అలాగే శ్రీ భరత్ విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేస్తే స్వల్ప తేడాతో ఓటమి వరించింది. అయినా ఈ ఇద్దరూ కూడా అయిదేళ్లూ తాము ఎంచుకున్న నియోజకవర్గంలోనే ఉంటూ జనంతో మమేకం అవుతూ విజయం వైపుగా అడుగులు వేశారు. దాని ఫలితమే ఇంతటి భారీ విజయం దక్కింది. లోకేష్ విజయం ఏపీ రాజకీయ చరిత్రలో ఏ ఎమ్మెల్యే అభ్యర్థికీ దక్కనిది. గత ఎన్నికల్లో తొంబై వేల దాకా జగన్ మెజారిటీ సాధించడమే రికార్డు అనుకుంటే దానిని దాటి లోకేష్ 91 వేల దాకా వెళ్లారు. అలా ఆయన సరికొత్త రికార్డుని క్రియేట్ చేశారు. ఇక శ్రీ భరత్ విజయమూ అలాంటిదే విశాఖ ఎంపీ హిస్టరీలో ఎవరికీ నాలుగు లక్షల మెజారిటీ ఇప్పటిదాకా దక్కలేదు. అలాంటి మెజారిటీని సాధించి శ్రీ భరత్ మామ కళ్లల్లో ఆనందం నిపారు. ఇది ఒక విధంగా భారీ విజయం అని అంటున్నారు. ఇల బాలయ్య అల్లుళ్ళు ఇద్దరూ అద్భుతమైన విజయాలతో దూసుకుని పోవడం అదే సమయంలో బాలయ్య కూడా హిందూపురం లో మూడోసారి ఎమ్మెల్యేగా మంచి మెజారిటీతో గెలిచి హ్యాట్రిక్ కొట్టడం ఇవన్నీ మామా అల్లుళ్ళకు విజయోత్సాహాలే అని అంటున్నారు.

## లక్షల మెజారిటీలు !

పరమే అయ్యాయి. అలాంటి చారిత్రాత్మకమైన విజయంలో బాలయ్య అల్లుళ్ళు ఇద్దరూ ఉన్నారు. ఈ ఇద్దరు అల్లుళ్ళూ 2019 ఎన్నికల్లో పోటీ చేశారు. తొలిసారి ఎన్నికల్లో నిలబడితే ఓటమి చూసారు. మంత్రిగా ఉంటూ నారా లోకేష్ మంగళగిరిలో పోటీ చేస్తే అయిదు వేల ఓట్ల తేడతో ఓటమి పలకరించింది. అలాగే శ్రీ భరత్ విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేస్తే స్వల్ప తేడాతో ఓటమి వరించింది. అయినా ఈ ఇద్దరూ కూడా అయిదేళ్లూ తాము ఎంచుకున్న నియోజకవర్గంలోనే ఉంటూ జనంతో మమేకం అవుతూ విజయం వైపుగా అడుగులు వేశారు. దాని ఫలితమే ఇంతటి భారీ విజయం దక్కింది. లోకేష్ విజయం ఏపీ రాజకీయ చరిత్రలో ఏ ఎమ్మెల్యే అభ్యర్థికీ దక్కనిది. గత ఎన్నికల్లో తొంబై వేల దాకా జగన్ మెజారిటీ సాధించడమే రికార్డు అనుకుంటే దానిని దాటి లోకేష్ 91 వేల దాకా వెళ్లారు. అలా ఆయన సరికొత్త రికార్డుని క్రియేట్ చేశారు. ఇక శ్రీ భరత్ విజయమూ అలాంటిదే విశాఖ ఎంపీ హిస్టరీలో ఎవరికీ నాలుగు లక్షల మెజారిటీ ఇప్పటిదాకా దక్కలేదు. అలాంటి మెజారిటీని సాధించి శ్రీ భరత్ మామ కళ్లల్లో ఆనందం నిపారు. ఇది ఒక విధంగా భారీ విజయం అని అంటున్నారు. ఇల బాలయ్య అల్లుళ్ళు ఇద్దరూ అద్భుతమైన విజయాలతో దూసుకుని పోవడం అదే సమయంలో బాలయ్య కూడా హిందూపురం లో మూడోసారి ఎమ్మెల్యేగా మంచి మెజారిటీతో గెలిచి హ్యాట్రిక్ కొట్టడం ఇవన్నీ మామా అల్లుళ్ళకు విజయోత్సాహాలే అని అంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## సమగ్ర దర్యాప్తు అవసరం

మునుపు ఉమ్మడి రాష్ట్రంలోకానీ నేటి విభజిత ఆంధ్రప్రదేశ్‌లోకానీ గడచిన దశాబ్దన్నర కాలంలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రభుత్వ, పేదల, అసైన్డ్ భూములపై కన్నేసి కాజేయడం ప్రజలకు బాగా అనుభవపూర్వకం. అందుకు విశాఖపట్నం కీలకం కావడం ఆలోచించాల్సిన సందర్భం. వైజాగ్, భోగాపురం చుట్టుపక్కల 800 ఎకరాల అసైన్డ్ భూములను, గతేడాది ప్రభుత్వం తెచ్చిన అసైన్‌మెంట్ భూముల బదిలీల నిషేధం (1977) సవరణ చట్టాన్ని అడ్డం పెట్టుకొని, అసైనీలను బలవంతపెట్టి, బెదిరింపులకు పాల్పడి హడావిడిగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారని పత్రికల్లో వార్తలొచ్చాయి. సిఎస్ అంటే యావత్ ప్రభుత్వ పాలనకు బాస్ అయిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్)పైనే ఆరోపణలొచ్చాయి. ఎన్నికల సమయంలో సర్వపాలనాధిపతి. ప్రభుత్వ, పేదల భూములను కాపాడాల్సిన బాధ్యత సిఎస్ సారధ్యంలోని యంత్రాంగానిది. కాగా తనపైనే ఆరోపణలొచ్చాయి కాబట్టి వెంటనే సమగ్ర విచారణకు ఆదేశించాల్సి ఉండింది. సిఎస్ ఆ పని చేయకుండా ఖండనలతో సరిపెట్టడం సరి కాదు. ఒక వేళ తనతో ప్రభుత్వంలోని పెద్దలు ఆ పని చేయించారనుకున్నా, బినామీ వ్యవహారాలైనా, సమగ్ర దర్యాప్తులోనే తేలుతాయి.


ప్రభుత్వం తెచ్చిన 35/2023 అసైన్‌మెంట్ చట్టాన్ని, దాని అమలుకు రూల్స్ నిర్ణయిస్తూ జారీ చేసిన జి.ఒ. 596ను అసాంతం పరిశీలిస్తే, పేదలకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములను పెద్దలు, కార్పొరేట్లు అప్పనంగా కొట్టేసే పథకం కనిపిస్తుంది. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో సాగుతున్న భూబాగోతం అందులో భాగమే. ఎస్‌సి, ఎస్‌టి, ఇతర పేదలకు సర్కారు కేటాయించిన వ్యవసాయ భూములపై సర్వహక్కులూ కల్పించేందుకు ఉద్దేశించింది సవరణ చట్టం. భూమిని అసైన్ చేసి 20 సంవత్సరాలైతే అమ్ముకోవచ్చు. వాస్తవానికి ఈ నిబంధన వాస్తవ అసైనీలకు కొంత వరకే మేలు చేస్తుంది. అసైనీల నుంచి ఇప్పటికే భూములను వశ పరుచుకున్న వారికి కూడా సర్వ హక్కులూ కల్పించడంలోనే అసలు కుట్ర దాగుంది. ఎవరు పొసెషన్‌లో ఉంటే వారిదే భూమి. ఈ లొసుగుతోనే పెద్దలు, బలవంతులు అసైన్డ్ భూముల కబ్జాలకు పాల్పడున్నారు. 1977 అసైన్డ్ చట్టానికి ఇటువంటి సవరణ చేయాలన్న ఆలోచన టిడిపి హయాంలోనే పురుడు పోసుకుంది. అయితే ఇళ్ల స్థలాల వరకే పరిమితమై, 2019లో ప్రభుత్వం దిగిపోయే చివరన చట్టం చేసింది. వైసిపి వచ్చాక రూల్స్ చేసింది. ఇళ్ల స్థలాల మట్టుకు 20 ఏళ్ల కాలపరిమితిని కాస్తా పదేళ్లకు కుదించింది. అసైన్డ్ భూములను కొట్టేసే విషయంలో వైసిపి, టిడిపి ఒకతానులో ముక్కలేనని అర్థమవుతుంది.

విశాఖ భూముల కుంభకోణం ఇప్పటిది కాదు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే యారాడ కొండలను మింగేశారని ధర్మాన ప్రసాదరావుపైనా, అప్పట్లోనే బొత్స సత్యనారాయణపైనా ఆరోపణలొచ్చాయి. నవ్యాంధ్ర ఉనికిలోచ్చాక విశాఖలో భూదందాలపై దర్యాప్తునకు 2017-18 ప్రాంతంలో అప్పటి టిడిపి ప్రభుత్వం సిట్ వేసింది. భూకబ్జాలపై ఆ సమయంలో మంత్రులుగా ఉన్న టిడిపి నేతలు అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు తదితరులపై విమర్శలొచ్చాయి. వైసిపి ప్రభుత్వం వచ్చాక మరొక సిట్ వేశారు. ఈ ప్రభుత్వంలో కూడా భూఅక్రమాలు యధేచ్ఛగా సాగాయని ప్రజలే చెబుతారు. ఎక్కడో కడప నుంచి శ్రీకాకుళం వచ్చి భూదందా చేస్తున్నారని గతంలో ధర్మాన ఆరోపించారు. ఇవన్నీ చూస్తుంటే తమ అనుయాయూలను కాపాడుకునేందుకు టిడిపి, వైసిపి ప్రభుత్వాలు వేసిన సిట్ నివేదికలు బహిర్గతం కాకుండా తొక్కిపెట్టారనే భావన ప్రజల్లో బలంగా ఉంది. పేదలు కొన్ని దశాబ్దాలుగా తమ అనుభవంలో ఉన్న భూములకు పట్టాలిమ్మంటే సవాలక్ష అభ్యంతరాలు చెప్పే ప్రభుత్వాలు, మాఫియాలపై మాత్రం ఉదాసీనత కనబరచడం దుర్మార్గం. ప్రభుత్వ, పేదల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వాధీశులే దురాక్రమణలకు పాల్పడటం, కబ్జాకోరులకు అండగా నిలవడం దారుణం. పార్టీలతో సంబంధం లేకుండా ఎవరు అధికారంలోకొచ్చినా విశాఖ భూముల కుంభకోణంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించి, బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి. అప్పుడే పేదలకు న్యాయం జరుగుతుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# వర్గ స్వభావాన్ని మరుగుపరిచే లక్షణం




వారసత్వ పన్ను విషయంలో బిజెపి అనుసరిస్తున్న వైఖరిని బట్టి ఫాసిస్టు స్వభావం గల ప్రభుత్వాలు ఏ విధంగా వ్యవహరిస్తాయో తెలుసుకోవచ్చు. నయా ఉదారవాద శకంలో ఆదాయాల్లో, సంపదలో అసమానతలు ఎంత విపరీతంగా పెరిగాయో అందరికీ తెలిసిన విషయమే. ఇదేదో కేవలం మన దేశానికే పరిమితమైన ధోరణి కాదు. ఇది అంతర్జాతీయంగా జరుగుతున్న సంగతి. బూర్జువా వర్గ వేదికలలో సైతం దీని మీద చర్చ జరుగుతోంది. ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం)లో కూడా ఈ అసమానతల పెరుగుదలను అరికట్టే చర్యల ఆవశ్యకత గురించి పదే పదే చర్చ జరుగుతోంది. అవధులు లేని విధంగా ఆదాయాల్లో, సంపదలో అసమానతలు ఈ విధంగా పెరిగిపోవడం అనేది పెట్టుబడిదారీ వ్యవస్థ మనుగడకు ముప్పు కాగలదని ప్రపంచంలోని అత్యంత సంపన్నులు సైతం గుర్తించారు. ఇలా గుర్తించినందువల్లనే పలువురు అమెరికన్ శతకోటీశ్వరులు కొంత కాలం క్రితం తమ మీద, తక్కిన సంపన్నుల మీద అదనపు పన్నులు విధించాలని సూచిస్తూ ప్రకటించారు. ప్రస్తుతం మన దేశంలోని సంపన్న వర్గాలు మాత్రం అటువంటి దూరదృష్టిని ఏ మాత్రమూ ప్రదర్శించడంలేదు. ఫాసిస్టు శక్తులను బలపరిస్తే చాలునని, ఆ శక్తులు మత, కుల విద్వేష రాజకీయాలను ప్రయోగించి ఎన్నికల్లో ఏదోవిధంగా గెలుస్తాయని, ఆ తర్వాత తమ ఆధిపత్యానికి ఎదురయ్యే ఎటువంటి సవాలునైనా అత్యంత నిరంకుశ చర్యల ద్వారా అణచివేస్తాయని, అటువంటి ఫాసిస్టు శక్తుల తోడును ఉపయోగించుకుని తమ ఆదాయాలను, సంపదను అనంతకాలం పెంచుకుంటూ పోవచ్చునని ఆ సంపన్న వర్గాలు భావిస్తున్నాయి. ఒకానొక సమయంలో జి.డి.బిర్లా వంటి భారతీయ బూర్జువాలు తమ తమ సంపదలను విచ్చలవిడిగా ప్రదర్శిస్తూ పోవద్దని తక్కిన పెట్టుబడిదారులకు సలహా ఇస్తూండేవారు. ఆ కాలంలో ప్రజానీకంలో వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉందన్న భయం వారిని వెన్నాడుతూ వుండేది. ఇప్పుడటువంటి భయాలు ఏమీ లేవు. ఇప్పటి బూర్జువా వర్గం హిందూత్వ శక్తులతో తమ చెలిమి కొనసాగుతున్నంత కాలం తమకేమీ ఢోకా లేదన్న ధీమాతో ఉన్నారు. తమ ఆధిపత్యానికి ఎటువంటి సవాలు ఎదురైనా, దానిని హిందూత్వ శక్తులు అణచివేయగలవన్న నమ్మకంతో వారున్నారు. తమవద్ద ఎంత సంపద పోగుబడినా ఎటువంటి ముప్పూ రాదని వారు భావిస్తున్నారు. వారసత్వ పన్ను విషయంలో హిందూత్వ శక్తులు స్పందించిన తీరు చూస్తే బూర్జువా వర్గం ఎందుకంత ధీమాగా ఉందో బోధపడుతుంది. ఆర్థిక అసమానతలను తగ్గించే పోరాటాన్ని ప్రారంభించడానికి సంపద పన్ను విధించడం (సంపద ఎంత ఎక్కువ ఉంటే అంత ఎక్కువ రేటు పన్ను శాతం ఉండేవిధంగా), తద్వారా లభించే ఆదాయాన్ని ఉపయోగించి పేదలకు ప్రయోజనం చేకూర్చేలా వారికి కొన్ని సార్వత్రిక ఆర్థిక హక్కులు కల్పించడం సరైన మార్గం. ఈ సంగతి ఎవరికైనా సులువుగానే బోధపడుతుంది. కొంతకాలం కిందట మేము వేసిన అంచనాల ప్రకారం పేదలకు అయిదు రకాల సార్వత్రిక ఆర్థిక హక్కులను ( విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి, పెన్షను) కల్పించడానికి కావలసిన ఆర్థిక వనరులను సమీకరించాలంటే సంపద పన్ను 2 శాతం గాను, మూడవ వంతు సంపదను వారసత్వ పన్ను గాను విధిస్తే, అది కూడా కేవలం భారతదేశంలోని అత్యంత సంపన్నులైన 1 శాతం ధనికుల మీద మాత్రమే విధిస్తే సరిపోతుందని నిర్ధారించాం. మన దేశంలో రూ.10 కోట్లు దాటి సంపద కలిగివున్న వారందరి మీదా 2 శాతం సంపద పన్ను, మూడో వంతు వారసత్వ పన్ను విధిస్తే పెరుగుతున్న ఆర్థిక అసమానతల వలన వచ్చే ముప్పును నివారించవచ్చునని థామస్ పికెటీ, అతడి సహచరులు కొంతకాలం నుండీ చెప్తూ వస్తున్నారు. సంపద పన్ను ఒక్కటే విధిస్తే అనేక మార్గాల ద్వారా ఆ పన్ను చెల్లించకుండా ఎగ్గొట్టే మార్గాలు దొరుకుతాయి. అదే సంపద పన్నుతో బాటు వారసత్వ పన్ను కూడా విధిస్తే ఆ విధంగా ఎగ్గొట్టడానికి సాధ్యంకాదు. పెట్టుబడిదారీ సిద్ధాంత ప్రాతిపదికన చూసినా, వారసత్వ పన్ను విధించడం సమర్ధనీయమే. తన కష్టంతో, చొరవతో పెట్టుబడిదారుడు సంపదను కూడగట్టగలుగుతాడు అన్నది పెట్టుబడిదారీ వర్గపు వాదన. అటువంటి కష్టార్జితాన్ని ఎంతవరకైనా ఆ పెట్టుబడిదారుడు పోగేయవచ్చు. ఐతే, పెట్టుబడిదారుడు తన కష్టంతో సేకరించిన సంపద అతడి తదనంతరం, అతడి సంతతికి చెందుతుంది. అతడి సంతానం ఎటువంటి కష్టమూ పడకుండానే, ఎటువంటి చొరవనూ చూపకుండానే, తేరగా తండ్రి సంపాదించిన సంపదకి హక్కుదారులు అవుతారు. ఇలా కష్టపడకుండా సంపదమీద హక్కు పొందడం పెట్టుబడిదారీ సిద్ధాంతానికే వ్యతిరేకం కాదా? అందుకే చాలా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో మరణానంతర పన్నుల రూపంలో గణనీయంగా వారసత్వ పన్ను వసూలు చేస్తున్నారు. ఉదాహరణకి జపాన్‌లో వారసత్వ పన్ను 55 శాతం ఉంది. కాని చాలా దిగ్భ్రాంతి గొలిపే విషయం ఏమంటే మన దేశంలో ఎటువంటి వారసత్వ పన్నూ అమలులో లేదు! ఏ మాత్రమూ వామపక్ష వాసనలు లేనివారు, నయా ఉదారవాద ఎజెండాని ఏ మాత్రమూ వ్యతిరేకించనివారు సైతం ఈ అసంగతమైన పరిస్థితిని గ్రహిస్తున్నారు.

# నక్క-రాబందు



తమ గుడిసెలోకి తలవంచుకుని పార్టీ నాయకులు రావడం చూసి కంగారు పడిపోయింది రంగి. గుడిసె ముందర మట్టిలో ఆడుకుంటున్నారు ఆమె ఇద్దరు కొడుకులు. 'దండాలు సారు. మీరు మా ఇంటికి రావడం ఏందో కలగా ఉన్నాది. మీరు కుర్చునేదానికి మంచి చాప కూడా లేకపాయనే' నొచ్చుకుంటూ చేతులు కట్టుకుని నిలబడ్డాడు రంగి మొగుడు. 'అది సరే నీపేరు ఏమిటన్నావు?' నెత్తి మీది ఖద్దరు టోపీ సవరించుకుంటూ అడిగాడు నాయకుడు . 'ఓబులేసు సారు' అన్నాడు తల గోక్కుంటూ. గుడిసె బైటకి వచ్చి, ఆడుకుంటున్న పిల్లలను దగ్గరకు పిలిచాడు నాయకుడు. ముక్కు చీమిడి కారుతున్న చిన్న పిల్లాడిని ఎత్తుకుని ముద్దు పెట్టుకుని, చేతి గుడ్డతో వాడి ముక్కు తుడిచాడు. నాయకుడి సహాయ కార్యకర్త ఇచ్చిన సబ్బు బిళ్ళ తీసుకుని, గుడిసె ముందర ఉన్న బొక్కెనలో నుంచి చెంబుతో నీళ్ళు తీసుకుని, పిల్లవాడి మీద పోసాడు. తర్వాత సబ్బుతో వాడి ఒళ్ళు రుద్దాడు. పిల్లాడి ఒంటి నించి మురికినీళ్ళు కారి గుడిసె ముందు కాలవ కట్టాయి. తాము తెచ్చిన తుండుగుడ్డతో వాడి ఒళ్ళు తుడిచి, కొత్తబట్టలు వేశాడు నాయకుడు. ఐదవ తరగతి చదువుతున్న సురేష్‌కి ఈ నాయకుని ప్రవర్తన వింతగా అనిపించింది. వాడికి కూడా కొత్తబట్టలు ఇచ్చారు. ఓబులేసు చేతికి ఐదు వందల నోటు ఇచ్చి 'రేపు వచ్చే ఎన్నికల్లో మన పార్టీ "నక్క" గుర్తుకి మీ ఓటు వేయండి. మీ జీవితాలు మార్చేస్తాను' అంటూ వెళ్లిపోయారు పార్టీ నాయకులు. ఓబులేసుకు పరమానందంగా ఉంది. ఈ సారి తప్పకుండా 'నక్క' గుర్తు పార్టీకే ఓటు వేయాలనుకున్నాడు. పుట్టి బుద్దెరిగాక ఒక్కరు కూడా తమకి కొత్త బట్టలు ఇవ్వలేదు. ఆ బట్టలు వేసుకుని సంబరంగా తమ్ముడితో ఆడుతూ ఈ విషయం తమ రహీం మాస్టారికి చెప్పాలనుకున్నాడు సురేష్. ఓ గంట తర్వాత మరో పార్టీ నాయకురాలు వాళ్ళ గుడిసెలోకి వచ్చింది కార్యకర్తలతో. ఈసారి వాళ్ళు రంగికి కొత్త చీర ఇచ్చారు. కట్టెల పొయ్యి మీద పెనం పెట్టి, రంగిని పక్కకు తప్పుకోమని, నాయకురాలు దోశలు పోసింది. పిల్లలకు తినిపించమని చెప్పింది. వెళుతూ వెళుతూ రంగి చేతిలో వెయ్యి రూపాయలు పెట్టి, తమ పార్టీ గుర్తు 'రాబందు' మీద మీ ఓటు ముద్ర వేయండి అని చెప్పి వెళ్లింది. పనిచేసే ఇళ్లల్లో వాళ్ళు ఇచ్చిన పాత చీరలు తప్ప కొత్త చీర ఎరగని రంగికి ఆ కొత్త తళుకుల ఎర్ర చీరని చూడగానే ఏనుగుని ఎక్కినంత సంబరంగా ఉంది. ఆ నాయకురాలు రంగి కంటికి దేవతలా కనపడింది. 'తప్పకుండా రాబందు గుర్తుకి ఓటు వేయాలి మనం' అని ఓబులేసుతో చెప్పింది. 'కాదు.. మనం నక్క గుర్తుకే ఓటెయ్యాలి' అన్నాడు ఓబులేసు పిల్లల వైపు చూస్తూ. నక్క, రాబందు అనుకుంటూ ఇద్దరూ వాదించుకున్నారు. గొడవ పెద్దది అయ్యింది. తమ్ముడిని గుడిసె బైట వదిలి, పక్కవీధికి పరుగుతీశాడు సురేష్. కొద్ది నిమిషాల తర్వాత గుడిసెలోకి రహీం మాస్టారు వచ్చారు. ఆయన్ని చూడగానే అప్పటిదాకా పాము, కప్పల మాదిరి గొడవ పడుతున్న రంగి, ఓబులేసు ఒక్కసారిగా నిశ్శబ్దం అయిపోయారు. మాస్టారి వెనుకే సురేష్ నిలబడ్డాడు. 'సురేష్ నాతో చెప్పింది నిజమేనా? ఎందుకు మీరిద్దరూ గొడవలు పడుతున్నారట?' సౌమ్యంగా రంగి వైపు చూశారు. 'చూడండి సారు. ఆ నాయకురాలు ఎప్పుడు లేంది మా ఇంటికి వచ్చి, నాకు కొత్త కోక ఇచ్చింది. బుడ్డోళ్లకు పెట్టమని దోశలు పోసింది. ఆమె ఎంత మంచిదో కదా. వాళ్ళ పార్టీకి ఓటు వేస్తే మంచిది అంటుంటే, వద్దంటాడు' అని మాస్టారికి ఓబులేసు మీద ఫిర్యాదు చేసింది రంగి. 'పిల్లోళ్లకు స్తానం పోసినాడు. కొత్త బట్టలు, డబ్బులు ఇచ్చినారు సారు. ఇంత మంచివోళ్లకు కదా ఓటు వేయాల్సింది' ఓబులేసు కూడా ఎదురు ఫిర్యాదు చేశాడు రంగి మీద. 'మరి ఇద్దరూ ఎవరికి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు?' మాస్టారు ప్రశ్నించారు. 'అదే తేలడం లేదు. ఎవరికి ఓటు ఏయాలో తమరే చెప్పండి సారూ' ఇద్దరూ ఒకసారి కూడబలుకున్నట్లు అడిగారు చేతులు కట్టుకుని. 'సురేష్ నా దగ్గరకి వచ్చి మీ గొడవ గురించి చెప్పడం మంచిదైంది. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం, అధికారం కోసం నాయకులు వింత వింత చేష్టలు చేస్తారు. బహుమతులు, డబ్బు ఇచ్చి, ప్రలోభ పెడతారు. తీరా అధికారం చేజిక్కించు కున్నాక, ఇంకో ఐదేళ్ల వరకు మీ ముఖం కూడా చూడరు కొందరు నాయకులు. అలాంటి వారిని నమ్మి, మీ విలువైన ఓటుని అసమర్థుల కోసం, స్వార్థపరుల కోసం వృథా చేయకండి' అని మాస్టారు అన్నారు. 'మరి మేము ఎవరికి ఓటు వేయాలి సారు' అంటూ రంగి, ఓబులేసు అయోమయంగా ముఖాలు పెట్టారు. 'అదే చెప్తున్నా. ఉపాధి కల్పించడం, పేదరికాన్ని రూపుమాపడం, పిల్లలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య, ఉన్నత చదువులకి అవకాశాలు కల్పించడం, కులమత ద్వేషాలు లేకుండా దేశ ప్రజలందరినీ సమానంగా చూసే ఉన్నతమైన ఆదర్శాలు గల నేతలను ఎన్నుకోండి.' అని రహీం ముగించాడు. 'మాస్టారు దగ్గర తమ పిల్లలే కాదు, తాము కూడా మంచి పాఠం నేర్చుకున్నాం ఈ రోజు' అని మంచివారికే ఓటేస్తామని ఇద్దరూ మాస్టారికి మాట ఇచ్చారు.


## కొబ్బరి నీళ్లు

# ఆరోగ్యానికి మేలు



కొబ్బరినీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. లేత కొబ్బరి నీళ్లలో అనేక సూక్ష్మ పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్, పొటాషియం, సోడియం అత్యధికంగా ఉండి శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెంచి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ నీటిలోని కాల్షియం ఎముకల్ని, పళ్ళను దృఢంగా ఉంచి, కండరాల బలోపేతానికి సహకరిస్తుంది. శరీరంలో సహజ లవణాల్ని కోల్పోయినప్పుడు కలిగే అలసట నుంచి కొబ్బరి నీరు కాపాడుతుంది. విరోచనాలతో ఇబ్బంది పడే వారు శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉండేందుకు కొబ్బరి నీరు తాగాలి. మెగ్నిషియం, క్యాల్షియం, పొటాషియం, సోడియం వంటి పోషకాలు ఉన్న కొబ్బరి నీరు తాగడం వల్ల గర్భవతులకు మలబద్ధకం, జీర్ణకోశంలో సమస్యలు తలెత్తవు. పాలిచ్చే తల్లులు ఈ నీళ్లు తాగితే పాల ద్వారా వారి బిడ్డలకు ఈ పోషకాలు అందుతాయి. కొబ్బరి నీరు తల్లి పాలలో చేరి లారిక్ యాసిడ్‌ను పెంచుతుంది. దీనిలో యాంటీఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఉంటాయి. కాబట్టి చిన్నపిల్లలు అనేక ఇన్ ఫెక్షన్ల నుంచి రక్షించబడతారు. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు రక్తపోటును తగ్గించడంలో సహకరిస్తాయి. కొబ్బరి నీరు మూత్రకోశ ఇన్‌ఫెక్షన్లు, మూత్రపిండంలో రాళ్లను తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రి నిద్రపోయే ముందు కొబ్బరి నీళ్లను ముఖంపై రాసుకుంటే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి.

# గొంతు గర గర పోవాలంటే



ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి. ఈ సమయంలో బ్యాక్టీరియా మన శరీరంపై దాడికి సిద్ధమవుతుంది. ముఖ్యంగా గొంతు సమస్యలు తెగ ఇబ్బంది పెడతాయి. గొంతులో గరగరగా ఉందంటే మన శరీరంలోకి ఏవో బ్యాక్టీరియా ప్రవేశిస్తోందని, వాటిపై మన రోగ నిరోధక శక్తి పోరాడుతోందని అర్థం. జలుబు, జ్వరం, అలెర్జీలు, కాలుష్యం, పొగ వంటివి గొంతు గరగరకు దారితీస్తాయి. దీన్ని సులభంగా దూరం చేసుకోవాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. గోరు వెచ్చని పాలలో అర టీ స్పూన్ పసుపు వేసి తాగాలి. ఇలా చేస్తే గొంతులో గరగర మాయమవుతుంది. అల్లాన్ని పేస్ట్ చేసి, దాల్చిన చెక్కను పొడి చేసి, వాటితో టీ పొడి కలిపి టీ పెట్టుకొని తాగాలి. ఇలా రోజుకు మూడుసార్లు చేస్తే ఫలితం కనిపిస్తుంది. అల్లాన్ని మెత్తగా నూరి, టీలో కలిపి ఐదు నిమిషాలు మరిగించి తాగినా మంచి ఫలితం ఉంటుంది. పుదీనా ఆకుల్ని నీటిలో వేసి ఐదు నిమిషాలు మరిగించి, ఆకులు తీసివేసి, ఆ నీళ్లు తాగాలి.

# చాంగే-6 ల్యాండ్ సక్సెస్



చైనాకు చెందిన లూనార్ ల్యాండర్ చాంగే-6 విజయవంతంగా జాబిల్లి ఆవలి వైపు ల్యాండయినట్లు చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకటించింది. బీజింగ్ కాలమానం ప్రకారం.. ఆదివారం ఉదయం అయిట్కిన్ బేసిన్ పేరిట ఉన్న ప్రదేశంలో చాంగే-6 సురక్షితంగా ఉపరితలాన్ని తాకినట్లు పేర్కొంది. ఆ దేశ అంతరిక్ష ప్రయోగాల్లో ఇదొక కీలక ముందడుగు. ఇప్పటి వరకు ప్రయోగించిన వాటిల్లో ఇదే అత్యాధునికమైంది. అక్కడి నమూనాలను సేకరించిన తర్వాత ఇది తిరిగి భూమికి బయలుదేరనుంది. గతంలో 2019లో కూడా చైనా చాంగే-4ను చంద్రుడి ఆవలివైపునకు ప్రయోగించింది. తాజాగా పంపిన ఈ మిషన్‌లో ఆర్బిటర్, ల్యాండర్, అసెండర్, రీఎంట్రీ మాడ్యూల్ అనే నాలుగు రకాల పరికరాలున్నాయి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/జూన్/05/2024




www.viswamvoice.com

# ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

## విజయం నాకు అహంకారం ఇవ్వదు అదోపెద్ద బాధ్యతగా భావిస్తాను

**వైసీపీపై కక్ష సాధింపు చర్యలుండవు,జనసేన నూటికి నూరు శాతం విజయం సాధించడం అపూర్వం వ్యవస్థల్లో రాజకీయ ప్రమేయం తగ్గిస్తాం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బలమైన పునాదులు నిర్మించేలా కూటమి పాలన ఉంటుంది,చీకటి రోజులు పోయాయి... కలిసికట్టుగా పనిచేసే రోజులు వచ్చాయి**

**మంగళగిరి విశ్వం మూవీస్ న్యూస్:**
చారిత్రక విజయానంతరం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 'జనసేనను 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంత బలంగా నమ్మారంటే- పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ విజయం సాధించడం సాధారణ విషయం కాదు. దేశంలో మరే పార్టీ పోటీ చేసిన ప్రతిచోటా 100 శాతం విజయాన్ని ఇప్పటి వరకు అందుకోలేదు. విజయం వల్ల నాకిప్పుడు అహంకారం కలగలేదు. విజయాన్ని నేను బాధ్యతగా భావిస్తాను. మనల్ని నమ్మిన వారి ఆకాంక్షను తీర్చాల్సిన అతి పెద్ద బాధ్యతగా ఈ విజయాన్ని స్వీకరిస్తాను. ఆంధ్రప్రదేశ్ కు ఇప్పుడు చీకట్లు వీడిపోయే సమయం వచ్చింది. చాలా జాగ్రత్తగా, ప్రజలకు జవాబుదారీగా పాలన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంద'ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి చారిత్రాత్మక విజయం సాధించిన అనంతరం హైదరాబాద్ నుంచి నేరుగా మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి పవన్ కళ్యాణ్ కుటుంబ సమేతంగా విచ్చేశారు. అనా కొణిదెల, అకీరా నందన్, సాయి ధరమ్ తేజ్ వచ్చారు.ఈ సందర్భంగా కార్యాలయంలో సంబరాలు జరుపుకునేందుకు వచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయనకు జయజయ ధ్వానాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ "ఐదు కోట్ల మంది ఆంధ్రులు చారిత్రాత్మక తీర్పునిచ్చారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుంది. ప్రజలకు జవాబుదారీ పాలన అనే మాటకు కట్టుబడి ఉంటుంది. ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. రాష్ట్ర పునాదులు బలంగా వేసేందుకు పని చేస్తాం. ఎవరిపైనా కక్షలు తీర్చుకోవడానికో, రాజకీయ శత్రువులను ఇబ్బందిపెట్టడానికో పని చేయం. ఇది అత్యంత కీలకమైన సమయం. ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తుని నిర్ణయించే సమయం. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నలుగుతున్న రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరు



బాధ్యతగా పని చేయాలి. ఓ తపస్సులా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేలా పాలన ఉంటుంది. శ్రీ జగన్ మీద వ్యక్తిగత ద్వేషం ఎప్పటికీ ఉండదువైసీపీ నాయకుడు వైఎస్ జగన్ మీద నాకు ఎప్పటికీ వ్యక్తిగత ద్వేషం ఉండదు. ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా గౌరవిస్తాం. వైసీపీ ఓడిపోయింది కదా అని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను హింసించడానికి కూటమి ప్రభుత్వం పని చేయదు. వైసీపీని ఇబ్బందిపెట్టడానికి ప్రజలు ఇంతటి విజయం అందించలేదు. ఈ విషయాన్ని జన సైనికులు, నాయకులు, వీర మహిళలు గుర్తుంచుకోవాలి. వ్యవస్థలను రక్షించడానికి, గౌరవించడానికి తగిన ప్రాధాన్యత ఇస్తాం. నా జీవితంలో విజయాలు అంత తేలిగ్గా రాలేదు. తొలి ప్రేమ మొదటి విజయం తర్వాత సినిమాల్లో వెనక్కి తిరిగి చూసుకునే అవసరం లేకపోయింది. నేను రాజకీయాల్లోకి డబ్బు కోసమో, కీర్తి కోసమో రాలేదు. సగటు మనిషి పడే బాధలు, వేదనలు నాలో కలిగి వాటికి సమాధానం వెతికే ప్రయత్నంలోనే రాజకీయాల్లోకి వచ్చాను. సామాన్యుడి బాధలు, యాతనలు ఎవరూ తీర్చలేరా? అనే ప్రశ్నే నన్ను రాజకీయాల్లోకి వచ్చేలా చేసింది. సామాన్యుడికి పూర్తి స్థాయిలో భరోసాగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలు మార్పు కావాలి అని బలంగా కోరుకున్నారు. పాలన మారాలి అని ఆకాంక్షించారు. అది తీరింది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా ఆంధ్రప్రదేశ్ బలమైన పునాదులు నిర్మించాలి. ఏరు దాటాక తెప్ప తగలేసేవాడిని కాదు ఆంధ్రప్రదేశ్ లో అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుంది. పది మందికి అన్నం పెట్టే రైతన్నకు అండగా నిలిచేలా, ఆడ బిడ్డలకు పూర్తి స్థాయి రక్షణ అందించేలా, మహిళలను సర్వ సత్తాకంగా నిలిపేందుకు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు సావధానంగా వినేలా, యువత ఆకాంక్షలు తీరేలా, కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. ఎన్నికల ముందు ఉద్యోగులకు సీపీఎస్ రద్దు మీద హామీ ఇచ్చాం. దాని పరిష్కారానికి అందరూ మెచ్చేలా ఏడాదిలో పరిష్కార మార్గం చూపిస్తాం. నేను ఏ సమస్య కూడా వదిలేసేవాడిని కాదు. ఏరుదాటాక తెప్ప తగలేసే రకం అసలే కాదు. ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకునేలా పాలన ఉంటుంది. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయించే బాధ్యత తీసుకుంటా. యువతకు సరైన మార్గంలో నైపుణ్యం అందించి వారికి తగిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. రాష్ట్రంలో శాంతి భద్రతలు చాలా బలంగా ఉండేలా పని చేస్తాం. వ్యవస్థల్లో రాజకీయ ప్రమేయం తగ్గించి ఎవరి పని వారు సక్రమంగా చేసేలా చూస్తాం. రైతుకు అనుకోని కష్టం వస్తే అక్కున చేర్చుకునే ప్రభుత్వాన్ని ప్రజలు చూస్తారు. సగటు మనిషికి భుజం కాసే ప్రభుత్వాన్ని ప్రజలు చూస్తారు. నా మానసిక స్థితి ఎప్పుడూ ఒకేలా ఉంది ఉన్నత లక్ష్యం కోసం రాజకీయ ప్రయాణం ప్రారంభించినప్పుడు, 2019లో రెండు చోట్ల ఓడిపోయి ఘోర పరాజయం పొందినప్పుడు ఈ ఆఫీసులో ఒక్కడినే ఉన్నప్పుడు ఎలాంటి మానసిక స్థితి ఉందో ఇంతటి ఘన విజయం సాధించినప్పుడు కూడా నేను అదే మానసిక స్థితిలో ఉన్నాను. నాకు గెలుపు బాధ్యతనిస్తుంది. ఇల్లు అలకగానే పండగ కాదు అని నాకు తెలుసు. చాలా బాధ్యతగా ప్రజలకు ఇచ్చిన హామీలు వారి కష్టాలను తీర్చేలా పని చేసేందుకు అహర్నిశలు పోరాడుతాను. ధర్మో రక్షతి రక్షిత: అని నమ్మిన వాడిని. ఆ ధర్మం కోసం నిలబడ్డాం. ఆ ధర్మమే ఇప్పుడు మనల్ని గెలిపించింది. కనిపించని ప్రతి శక్తికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. పిఠాపురం ప్రజలందరికీ అక్కడి జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మకి ప్రత్యేకంగా ధన్యవాదాలు. పిఠాపురం ప్రజలు. ఆకాశమంత విజయం ఇచ్చారు. నిర్మాణాత్మకంగా నిలబడతాం. ప్రజలకు అండగా ఉంటాం. ప్రజలతా పవన్ కళ్యాణ్ అంటే ఎవరో బయటి వ్యక్తి.. నాయకుడు అనుకోకండి. పవన్ కళ్యాణ్ మీ ఇంట్లోని వాడు. మీ కుటుంబ సభ్యుడు అనుకోండి. ఏ కష్టం వచ్చినా నా కార్యాలయం తలుపులు, నా ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయి" అన్నారు.

# ప్రజలకు రుణ పడి వుంటా ఎమ్మెల్యే వేగుళ్ల



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**
మండపేట నియోజకవర్గం ప్రజలకు రుణ పడి వుంటా నని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరావు పేర్కొన్నారు.ఘన విజయాన్ని అందించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.తనకు ఘన విజయాన్ని అందించిన మండపేట నియోజకవర్గ ప్రజలకు చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. అమలాపురం నుండి ఆయన ఫోన్ లో మీడియా తో మాట్లాడుతూ శాంతి భద్రతల అదుపుకు సహకరించాల్సిందిగా పోలీసు ఉన్నతాధికారులు కోరినట్లు చెప్పారు. వారి విజ్ఞప్తి మేరకు కూటమి నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. ఓటమి బాధలో వుండేవారిని బాధించే విధంగా కూటమి శ్రేణులు ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని కోరారు. త్వరలోనే సంబరాలు చేసుకుందామని, ప్రస్తుతానికి అందరూ సంయమనం పాటించాలని కోరారు.

# రాజా నగరంలో ఎన్డీఏ అభ్యర్థి బత్తుల ఘన విజయం

## నియోజకవర్గ రికార్డు బద్దలకొట్టిన బత్తుల,ఎన్డీఏ శ్రేణులు ఘనంగా సంబరాలు

**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:**
రాజా నగరం నియోజకవర్గాన్ని ఎన్డీఏ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ అత్యధిక భారీ మెజార్టీతో ఘన విజయాన్ని సాధించారు. మంగళవారం రాజమహేంద్రవరం నన్నయ యూనివర్సిటీలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా సాధించిన రికార్డును బత్తుల బలరామకృష్ణ 34048 ఓట్ల మెజార్టీతో బద్దలు కొట్టి, హౌరా అనిపించారు. రాజానగరం నియోజకవర్గంలో 16 రౌండ్లలోను బత్తుల బలరామకృష్ణ 105995 ఓట్లు, జక్కంపూడి రాజా 71946 ఓట్లు, ముండ్రు శ్రీనివాస్ 1901 ఓట్లు, కొత్తపల్లి భాస్కరరామం 1709 ఓట్లు సాధించగా, 2019 ఎన్నికల్లో జక్కంపూడి రాజా కంటే 2276 ఓట్లు అధికంగా సాధించి రాజా రికార్డును బద్దలు కొట్టారు. అనంతరం రాజానగరం నియోజకవర్గ ఎన్నికల అధికారి చైత్రవర్షిణి బత్తుల బలరామకృష్ణకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి సింగల్ డిజిట్ కె పరిమితం కావడంతో ప్రతిపక్షహోదాను కూడా కోల్పోయింది. తెదేపా రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో బూరుపూడి గేటు వద్ద తెదేపా కార్యంలో తెదేపాశ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నాయి. నియోజకవర్గంలో ఎన్డీఏ శ్రేణులు ప్రధాన కుడళ్ళలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకుంటూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జనసేన భాజపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# కందుల దుర్గేష్ కు శుభాకాంక్షలు తెలిపిన అనుశ్రీ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, టిడిపి జనసేన బిజెపి కూటమి నిడదవోలు నియోజకవర్గం ఎమ్మెల్యే కందుల దుర్గేష్ ను ఆ పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి ( అనుశ్రీ ) సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనుశ్రీ మాట్లాడుతూ జగన్ పాలనలో విసుగు పోయిన ప్రజలు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించారని అన్నారు. ఏటువంటి అవినీతి మచ్చలేని పవన్ కళ్యాణ్ రాజకీయ జీవితానికి అండగా శాసనసభలో ప్రజల పక్షాన గళం వినిపించి ప్రజా సమస్యలపై పోరాడి తిరుగులేని ప్రజానాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నగరి కమిటీ సభ్యులు నగర జనసేన పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేగుళ్ళకు మంత్రి ఛాన్స్



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**
మండపేట నియోజక వర్గ ఎమ్మెల్యేగా వరస గా నాల్గవసారి కూడా గెలుపొంది తున్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరావుకు కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవి వరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.డాక్టర్ బిఅర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో సీనియర్ శాసన సభ్యుడు ఆయనే. అత్యధిక మెజార్టీ సాధించడం తో బాటు పార్టీ కష్ట కాలంలో ఆయన చేసిన కృషినీ పార్టీ పరిగణనలోకి తీసు కున్నట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ తో అనుబంధం, నారా లోకేష్ కు ఆత్మీయుడుగా వుండటం ఆయనకు కలిసొ చ్చే అంశం. పార్టీకి ఆర్థికంగా నిలిచే వేగుళ్ళ మంత్రి వర్గంలో ఉంటారనేది ఇప్పుడు చర్చినీయంగా మారింది.

# కాకినాడ రూరల్ ఎమ్మెల్యేగా

## 71, వేల 822 భారీ మెజారిటీతో పంతం గెలుపు

## చరిత్ర సృష్టించిన నానాజీ



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
గత మే నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నిక ల్లో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసే న పార్టీ నుండి పోటీ చేసిన పంతం నానాజీ తన ప్రత్యర్థి మాజీ మంత్రి కురసాల కన్నబాబు పై అత్యంత భారీ మెజారిటీతో చరిత్రలో నిలిచిపోయేటట్లు చెరగని ముద్ర వేసుకుని సుమారు 71 వేల 822 అత్యంత భారీ మెజారిటీతో నానాజీ గెరిపొందారు. ఆనాడు ప్రజారాజ్యం పార్టీకి రూరల్ కంచుకోటగా గంపగుత్తగా ఓట్లు వేసిన అభిమానులు అదే స్పీడ్ తో పంతం నానాజీకి మంచి విజయాన్ని అందించారు. జన సైనికులు టిడిపి నాయకులు బిజెపి నాయకులు ఆనందోత్సాహంతో మిఠాయిలు పంచుకున్నారు. రాష్ట్రమంతా పవన్ కళ్యాణ్ ప్రపంచంతో అనుకూల పవనాలు పవనాలు వియడంతో కూటమి గెలుపు తో ఫ్యాన్ పార్టీ బేజారయ్యింది.

# 'రంప 'లో శిరీషా విజయం



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం,జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలిచి విజయాన్ని మూటగట్టుకున్నారు. అందులో భాగం గా రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం స్థానాని కి జరిగిన ఎన్నికలలో ప్రధాన పార్టీలైన వైసీపీ టిడిపి లతో పాటు గిరిజన సంఘం తదితర సుమారు ఇరవైమంది పైచిలుకు పోటీ పడగా నాడు వెలువడిన ఫలితాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి నాగూలాపల్లి ధన లక్ష్మీ పై టిడిపి అభ్యర్థి మిరియాల శిరీషా దేవి 9139ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి వచ్చినా తూర్పు మన్యం రంపచోడవరం లో వైసీపీ విజయం సాధిస్తుందని అందరూ భావించారు. రాష్ట్ర వ్యాప్తంగా వీచిన పచ్చ జెండా సునామీలో రంపచోడవరం లో కూడా టీడీపీ అనూహ్యంగా నేను సైతం అన్న చందంగా టీడీపీ విజయ కేతనం ఎగుర వేసింది.ఒకప్పుడు టీడీపీ కంచుకోటగా ఉన్న రంప లో 2014లో వైసీపీ నుంచి వంతల రాజేశ్వరి విజయం సాధించి వైసీపీ నియోజకవర్గం నాయకులతో పొడచూపిన విభేదాలతో టిడిపి పార్టీలో చేరారు. అనంతరం 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ నుంచి పోటీ చేసిన నాగూల పల్లి ధనలక్ష్మి ప్రత్యర్థి వంతల పై పోటీ చేసి 23వేల ఓట్ల మెజారిటితో విజయం సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికార వైసీపీ ప్రభుత్వం పై ఉన్న ప్రజా వ్యతిరేకతలో రాష్ట్రంలో ఫలితాలు ఎలా ఉన్న రంప లో వైసీపీ విజయం తధ్యం అన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా వీచిన టిడిపి సునామీలో నేను సైతం అంటూ రంప లో టిడిపి విజయం సాధించగా వైసీపీ పరాజయం పాలైంది.

# తూర్పులో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు

## కూటమి ప్రభంజనానికి వైకాపా కుదేలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లాలో ఏడు అసెంబ్లి నియోజక వర్గాల వారీగా గెలుపొందిన అభ్యర్ధులకు పోలైన ఓట్లు ,సమీప అభ్యర్థిపై సాధించిన మెజార్టీ .అనపర్తి బిజెపి అభ్యర్ధి నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి 105720, వైసీపీ సత్తి సూర్యనారాయణ రెడ్డి 84,870 సాధించిన మెజార్టీ 20,850 (మొత్తం పోలైన ఓట్లు 196754 ఈవిఎమ్ ఓట్లు 194962 పోస్టల్ బ్యాలెట్లు 1792 పోలయ్యాయి రాజానగరం నియోజకవర్గం జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ 105995. వైసిపి అభ్యర్థి జక్కంపూడి రాజా పై 71946 సాధించిన మెజార్టీ 34049 (మొత్తం పోలైన ఓట్లు 190938 – ఈవిఎమ్ ఓట్లు 189503 పోస్టల్ బ్యాలెట్లు1435 పోలయ్యాయి. రాజమండ్రి రూరల్ టీడీపీ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి 129060, వైసిపి అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ 64970, సాధించిన మెజార్టీ 64090 (మొత్తం పోలైన ఓట్లు 202058 – ఈవిఎమ్ ఓట్లు 199219, పోస్టల్ బ్యాలెట్లు 2839 పోలయ్యాయి. రాజమండ్రి నగర నియోజవర్గ టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ 123291,వైసిపి అభ్యర్థి మార్గాని భరత్ రామ్ 51887,సాధించిన మెజార్టీ 71404 (మొత్తం పోలైన ఓట్లు 182151, ఈవిఎమ్ ఓట్లు 179455 పోస్టల్ బ్యాలెట్లు 2696 పోలయ్యుయి.కొవ్వూరు నియోజవర్గం టిడిపి ముప్పిడి వెంకటేశ్వరరావు 92743 , వైసిపి తలారి వెంకట్రావు 58797 సాధించిన మెజార్టీ 33,946 (మొత్తం పోలైన ఓట్లు 159111 ,ఈవిఎమ్ ఓట్లు 157471 పోస్టల్ బ్యాలెట్లు 1640 పోలయ్యాయి. గోపాలపురం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట రాజు 114420 ,వైసిపి అభ్యర్థి 87636, సాధించిన మెజార్టీ 26784 (మొత్తం పోలైన ఓట్లు 211659 ఈవిఎమ్ ఓట్లు 210390 పోస్టల్ బ్యాలెట్లు 1269 రావడం జరిగింది.నిడదవోలు నియోజకవర్గ జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ 104089 , వైసిపి అభ్యర్థి జి వి శ్రీనివాస్ నాయుడు 69990 ,సాధించిన మెజార్టీ 34,799 ( మొత్తం పోలైన ఓట్లు 182503 , ఈవిఎమ్ ఓట్లు 180701 పోస్టల్ బ్యాలెట్లు 1802 పోలయ్యాయి.





తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కూటమి బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి ఎంపీగా గెలుపొందిన ఆమెకు నియామక పత్రాన్ని తూర్పుగోదావరి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ మాధవిలత అందజేశారు




అనపర్తి అసెంబ్లి నియోజక వర్గ అభ్యర్థిగా నల్లమిల్లి రామకృష్ణరెడ్డి కి ఎమ్మెల్యే గా ధృవపత్రాన్ని సిటి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం..మాధురీ అందజేశారు.



రాజానగరం అసెంబ్లి నియోజకవర్గ అభ్యర్థి గా బత్తుల బలరామకృష్ణ7 విజయం. ఎమ్మెల్యే గా ధృవపత్రన్ని రాజానగరం నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ,ఆర్డీఓ ఏ. చైత్ర వర్షిణి అందజేశారు.




రాజమండ్రి సిటీ అసెంబ్లి నియోజక వర్గ అభ్యర్థిగా ఆదిరెడ్డి వాసు విజయం ఎమ్మెల్యేగా ధృవపత్రాన్ని సిటి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి మున్సిపల్ కమిషనర్ కె . దినేష్ కుమార్ ందజేశారు.




నిడదవోలు అసెంబ్లి నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే గా కందుల దుర్గేష్ కు ధృవపత్రాన్ని నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్.వి రమణ నాయక్ అందజేశారు.



కొవ్వూరు నియోజకవర్గ అభ్యర్థికి ఎమ్మెల్యే గా ముప్పిడి వెంకటేశ్వరరావు కు ధృవపత్రాన్ని నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ అందజేశారు



గోపాలపురం అసెంబ్లి నియోజక వర్గ అభ్యర్థిగా మద్దిపాటి వెంకట రాజు ఎమ్మెల్యే గా ద్రువపత్రాన్ని నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె ఎల్ శివ జ్యోతి అందజేశారు.

# తెలుగుదేశం అభ్యర్థి మిర్యాల శిరీష దేవి

## పట్టం కట్టిన రంప చోడవరం నియోజకవర్గ ప్రజలు



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** గత పది సంవత్సరాల నుండి వైయస్సార్ పార్టీకి ఎంతో మెజార్టీ చేకూర్చి గెలిపించిన రంపచోడవరం లోని 11 మండలాల ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి మిర్యాల శిరీష కు అనూహ్య విజయాన్ని చేకూర్చటం జరిగింది. 2014లో ఎన్నికల్లో రాష్ట్రమంతా తెలుగుదేశం అభ్యర్థులు గెలిచినా రంపచోడవరంలో వైఎస్ఆర్సిపి అభ్యర్థి వంతల రాజేశ్వరి కి గెలుపు చేకూర్చారు. అలాగే 2019 ఎన్నికల్లో నాగులపల్లి ధనలక్ష్మికి సుమారు 40 మెజార్టీతో వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున ఎన్నుకోబడింది.20 24 ఎన్నికలో మిరియాల శిరీష వైఎస్ఆర్సిపి అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి సుమారు పదివేల పైన ఓట్లతో మెజార్టీ సాధించి తెలుగుదేశం అభ్యర్థిగా గెలవటం అనూహ్య విజయంగా భావించవచ్చు. ఒకానొక సందర్భంలో రాష్ట్రమంతా ఒక ఎత్తుగా భావించి, రంపచోడవరం లో గ్యారెంటీగా గెలుపు సాధిస్తుందని కొంతమంది మేధావులు భావించారు. రాష్ట్రంలో గాని, రంపచోడవరం నియోజకవర్గంలో కానీ ఆలోచనలు తలకిందులై ఎక్కువ మెజార్టీ సాధించలేకపోయినా తెలుగుదేశం అభ్యర్థులు గెలవడం అందరిని ఆశ్చర్యపరిచింది. మేనిఫెస్టో ప్రకారం తెలుగుదేశం ,జనసేన, బిజెపి కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని, అలాగే పోలవరం ముంపు మండలాల్లో ఉన్న బాధితులు తమకు పరిహారం త్వరగా అందించాలని ఆశతో తెలుగుదేశాన్ని గెలిపించినట్లు భావిస్తున్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల కు పునరావాసం తో పాటు పరిహారం త్వరగా అందజేస్తారని ఆశిస్తున్నారు. ఈ మేరకు కూటమి నాయకులు చొరవ చూపి ప్రజలకు మేలు చేస్తారని ఆకాంక్షిద్దాం.

## కూటమిని భారీ మెజారిటీతో గెలిపించిన ఓటర్ మహాశయులకు శతకోటి వందనాలు



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో అన్ని అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీని అందించిన ఓటర్ మహాశయులందరికి శతకోటి వందనాలు అని చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం లో టిడిపి అభ్యర్థి 10154 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో ముంపు మండలాల్లో తెలుగుదేశం పార్టీకి కృషిచేసిన జమాల్ ఖాన్ కు అభినందన వెల్లువ మొదలైంది. ఎన్నికల సమయంలో అత్తికొద్ది సమయంలోనే నాలుగు మండలాల్లోనే అనేక గ్రామాల్లో తన ప్రజా సేవల ద్వారా లబ్ధి పొందిన ప్రజలను టిడిపి వైపు తిప్పడంలో కీలక పాత్ర పోషించారు. వైసీపీకి కంచుకోటగా ఉన్న చింతూరు కూనవరం విఆర్ పురం ఎటపాక మండలాల్లో జమాల్ ఖాన్ చాప కింద నీరుల ఓటరులను ప్రభావితం చేశారు. దాంతో రంపచోడవరం ఎమ్మెల్యే ఎమ్మెల్యేగా శిరీష గెలుపొంది. గోదావరి వరదలతో అతలాకుతలం ఐన ముంపు బాధితులను ఓ ప్రభుత్వం వలె ప్రజలను ఆదుకున్నారు. దాంతో నాలుగు మండలాల్లో ఆయన సేవలను గుర్తించిన ప్రజలు, ఎన్నికల ప్రచారం వేళ బ్రహ్మరథం ప ట్టడంతో పాటు అధికార వైసీపీ కుటుంబాలు సైతం జమాల్ ఖాన్ మాటకు కట్టుబడి ఓట్ల సునామీ పారించారు. వైసీపీకి 56 వేల మెజార్టీ రాగా 24 ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవాన్ని చూడాల్సి వచ్చింది. సందర్భంగా జమాల్ కానీ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటామని, ప్రజా సేవకు అంకితం అవుతామని ఈ విజయం ప్రజా విజయమని ఓటర్ మహాశయులకు శతకోటి వందనాలు అని ఆయన అన్నారు. పవన్ కళ్యాణ్, మిరియాల శిరీష తదితరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల మనిషిగా నిలిచినందుకే ఆదిరెడ్డికి భారీ మెజారిటీ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** టిడిపి జనసేన బిజెపి కూటమి తరపున రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆదిరెడ్డి శ్రీనివాస్ ను జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి (అనుశ్రీ)సత్యనారాయణ ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనుశ్రీ మాట్లాడుతూ ఆదిరెడ్డి కుటుంబమంతా అధికారానికి అతీతంగా నిత్యం ప్రజా సమస్యలపై పోరాడినందుకే నగర ప్రజలంతా భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. నగరంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, శాశ్వత మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయడం, మెరుగైన వైద్య సేవలు అందించడం వంటి కీలక విషయాలపై ఆదిరెడ్డి వాసు దృష్టి సారించి సమస్యలను పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.పవన్ కళ్యాణ్, చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రాన్ని సుసంపన్న మైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంలో ఆదిరెడ్డి వాసు తన వంతు పాత్ర పోషిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నగర కమిటీ సభ్యులు నగర జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన శుభాకాంక్షలు తెలియజేశారు.బత్తుల గెలుపుతో సంబరాలు జరిపిన – సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబుసీతానగరం విశ్వం వాయిస్ దినపత్రిక తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయం నందు రాజానగరం నియోజకవర్గం నుండి బత్తుల బలరామకృష్ణ 34049 ఓట్లు మెజారిటీతో గెలుపొందడంతో సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు తూర్పు గోదావరి జిల్లా సెక్రటరీ పలివెల వీరబాబు కేకును కట్ చేసి పలువురు కార్యకర్తలకు అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ బత్తుల గెలుపు రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. రాజానగరం నియోజకవర్గం నుండి కూటమి గెలుపుకు సిపిఐ ఎంఎల్ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడం జరిగిందని పలివెల వీరబాబు తెలిపారు. కూటమి తరపున విజయాన్ని సాధించిన బలరామకృష్ణను ఆయన నివాసం వద్ద కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని పలివెల తెలియజేశారు. సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ కార్యాలయం ముందు టపాసులు పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్ధే నాగరాజు, జిల్లా కమిటీ సభ్యుడు నందమూరి చిట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పి గన్నవరం నియోజకవర్గం జనసేన కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ఘన విజయం



**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్ :** పి . గన్నవరం నియోజకవర్గం జనసేన, తెలుగుదేశం పార్టీ , బిజెపి ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ అఖండ భారీ మెజారిటీ విజయంతో ... విజయం సాధించారు. ప్రతి రౌండ్ రౌండ్ కి ఆదిత్యత కనిపించింది. తొలి నుంచి కూడా గిడ్డి సత్యనారాయణకు నియోజకవర్గంలో మంచి మద్దతు లభించింది . తన సమీప అభ్యర్థి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఓటమిపాలయ్యారు. గిడ్డి సత్యనారాయణకు పి గన్నవరం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో అంబాజీపేట మండలం, అయినవిల్లి మండలం మామిడికుదురు మండలం, పి. గన్నవరం మండలం నాలుగు మండలాల్లోనూ ప్రతి రౌండ్ రౌండ్ లోను మెజార్టీ వచ్చింది. జనసేన అభ్యర్థి గడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రజలందరికీ సేవ చేసే భాగ్యాన్ని దేవుడు కల్పించాడనీ అన్నారు. జనసేన అధినేత ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ కి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి , నియోజకవర్గంలో ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# జగ్గంపేట చరిత్రలో కనీ విని ఎరగని విజయాన్ని అందుకున్న జ్యోతుల నెహ్రూ

## జగ్గంపేట శాసనసభ్యుడిగా 52775 ఓట్ల మెజార్టీతో ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ గెలుపు




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ జగ్గంపేట శాసనసభ్యుడిగా 52775 ఓట్ల మెజార్టీతో చరిత్రలో కని విని ఎరగని మెజార్టీతో గెలుపొందారు. జగ్గంపేట నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఇంతటి భారీ మెజార్టీతో గెలుపొందిన ఏకైక వ్యక్తి జ్యోతుల నెహ్రూ, 113593 ఓట్లు జ్యోతుల నెహ్రూకు ఓట్లు పోలు అయ్యాయి తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థితోట నరసింహం కు 60 917 ఓట్లు పోలవగా, ఇండిపెండెంట్ అభ్యర్థి పాఠం శెట్టి సూర్యచంద్రకు12531 ఓట్లు పోలయ్యాయి. జగ్గంపేట చేరుకున్న జ్యోతుల నెహ్రూకు టిడిపి జనసేన బిజెపి నాయకులు పుర ప్రముఖులు పలువురు భారీ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా వరుపుల సత్యప్రభ ఘనవిజయం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
2024 సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ, తెలుగు దేశం, జనసేన పార్టీల కూటమి (ఎన్.డి.ఎ.) ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సత్యప్రభ ఘన విజయం సాధించారు. ఆమె విజయం నియోజకవర్గంలో నభూతో నభవిష్యతి అన్న సామెత మాదిరిగా తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, స్వయానా తాత అయిన వరుపుల సుబ్బారావుపై 38,046 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించి నియోజకవర్గ స్థాయిలో చరిత్ర సృష్టించారు. నియోజకవర్గం మొత్తం ఓట్లను 17 వలయాల విడతల వారీగా లెక్కించే ప్రక్రియలో భాగంగా వరుపుల సుబ్బారావు స్థానిక ఏలేశ్వరం మండలం ఓట్ల మొదటి వలయం లెక్కింపు నుంచే సత్యప్రభ ఓట్ల ఆధిక్యం కనిపిస్తూ చివరి 17 వలయం విడత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకూ కూడా ఆ ఆధిక్యం అలా కొనసాగుతూనే వచ్చింది. వరుపులకు ఏలేశ్వరం మండలంలోనే ఆధిక్యం రాకపోవడంతో ప్రత్తిపాడు అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు ఓట్ల శాతం ఓటమి దిశగా కొనసాగుతూ వస్తోందని, ఇక విజయం వరుపుల సత్యప్రభ సొంతమని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కోడై కూసింది. నియోజకవర్గం నుంచి మొత్తం 15 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీలో తలపడగా సత్యప్రభ, సుబ్బారావు ఇద్దరి మధ్యే ప్రధానంగా ఎన్నికల ప్రచారం హెూరా హెూరీగా జరుగగా ఈ ఎన్నికలతో ముచ్చటగా మూడో దఫా కూడా విజయం సాధించి హ్యాట్రిక్ ను సాధిద్దామనుకున్న మాజీ ఎమ్మెల్యే సుబ్బారావు పరాజయం పాలయ్యారు. వీరిరువురూ గాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొంతిన శివరాజా 872 ఓట్లతో మూడో స్థానంలో ఉన్నారు. ఈయనతో పాటు పోటీలో ఉన్న మిగతా 13 మంది ఎమ్మెల్యే అభ్యర్థులకూ కనీసం డిపాజిట్లు కూడా దక్కలేదు. ఒకప్పుడు పర్వత సుబ్బారావు కాలం నుంచి తెలుగు దేశం పార్టీకి




**నియోజకవర్గం మొత్తం ఓట్లు 2,17,227,**
**ఎన్నికల్లో మొత్తం నమోదైన ఓట్లు 1,74,893**
**సత్యప్రభకు నమోదైన ఓట్లు 1,01,856**
**వైకాపా అభ్యర్థి సుబ్బారావు ఓట్లు 63,810**
**సుబ్బారావుపై సత్యప్రభ ఆధిక్యం 38,046**
**మనవరాలి చేతిలో ఓడిన తాత సుబ్బారావు**
**తెలుగుదేశం రెండో మహిళా ఎమ్మెల్యే సత్యప్రభ**
**నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం**


కంచుకోటగా ఉన్న ప్రత్తిపాడు నియోజక వర్గంలో ఇన్నేళ్ళ తర్వాత తెలుగు ప్రజల రాజకీయ ఆత్మ గౌరవ పతాక తెలుగుదేశం పార్టీ పతాకాన్ని మరోమారు రెపలాడించిన, పార్టీ గౌరవాన్ని సమున్నతంగా నిలపిన తాజా విజేత వరుపుల సత్యప్రభకు తన విజయ ధృవీకరణ పత్రాన్ని జిల్లా కేంద్రం కాకినాడలోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయంలోని డాక్టర్ భీమారావ్ రామ్ జీ అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయ భవనంలోని ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రంలో నియోజకవర్గం ఎన్నికల అధికారి ఏ.శ్రీనివాసరావు సగౌరవంగా అందించారు. ఈ విజయోత్సాహంలో పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి మీడియా ద్వారా సత్రప్రభ మాట్లాడుతూ తనకు ఇంతటి ఘన విజయాన్ని అందించిన నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని హామీ ఇచ్చారు. తన ఈ ప్రజా విజయాన్ని స్వర్గీయ ప్రజానేత, తన పతిదేవుడు వరుపుల రాజన్నకు అంకితం ఇస్తున్నాను అన్నారు. నియోజకవర్గం ప్రజలు ఆనంద సంబరాలు జరుపుకున్నారు. చరిత్రను తిరగ రాసిన సత్యప్రభ ఈ నియోజకవర్గంలో 1955 నుంచి 2024 వరకూ ఇప్పటికి 16 దఫాలు ఎన్నికలు జరుగగా 1994 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంపై తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పర్వత సుబ్బారావు 21,637 ఓట్ల ఆధిక్యతను సాధించారు. పర్వతకు 68,066 ఓట్లు, ముద్రగడకు 46,429 ఓట్లూ వచ్చాయి. అప్పటి నుంచి గడచిన 2019 ఎన్నికల వరకూ కూడా పర్వత సుబ్బారావుదే రికార్డు స్థాయి ఆధిక్యత కొనసాగుతూ వచ్చింది. ఇదే తెలుగు దేశం పార్టీ నుంచి పోటీ చేసిన వరుపుల సత్యప్రభ తన తొలి తాజా విజయంతో ఆ గత 1994 ఎన్నికల ఫలితాల ఆధిక్య చరిత్రను తిరగరాసారు. అందుకే సత్యప్రభ విజయాన్ని నభూతో నభవిష్యతి అని కొనియాడ వలసి వస్తోంది. 1994 లో విజయం సాధించిన పర్వత సుబ్బారావు మలి విడత 1999 ఎన్నికల్లో తన సతీమణి పర్వత బాపనమ్మను ఇదే తెలుగు దేశం పార్టీ నుంచి పోటీలో నిలపగా ఆమె విజయం సాధించారు. నియోజకవర్గానికి తొలి మహిళా ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ అయితే రెండో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కావడం ఒక విశేషమైతే వీరిరువురూ కూడా తెలుగు దేశం పార్టీ విజేతలే కావడం రెండో విశేషం. వీరు ఒకే కాపు సామాజికవర్గం మహిళా ఎమ్మెల్యేలు కావడం కూడా మూడో విశేషం.

## మండపేట టిడిపి కంచు కోట

### నాలుగోసారి ఎమ్మెల్యేగా వేగుళ్ల ఎన్నిక రికార్డు సృష్టించిన ఘనత



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**
మండపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా నాలుగోసారి వేగుళ్ళ జోగేశ్వరరావు ఎన్నికై రికార్డు సృష్టించారు. మండపేట నియోజవర్గం ఏర్పడిన అనంతరం జరిగిన ప్రతి ఎన్నికల్లోను ఆయనే ఇక్కడి శాసనసభ్యుడుగా ఎన్నిక కావడం విశేషం.మండపేట నియోజకవర్గానికి సంబంధించి 2024 ఎన్నికల్లో ఆయన 44,434 ఓట్లు మెజార్టీతో సంచలన విజయాన్ని నమోదు చేశారు. 2009 నుండి వరుసగా 2009, 2014, 2019, 2024లో ఆయన మండపేట నియోజవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. కార్యకర్తలకు అండగా నిలిచి ఎప్పటికప్పుడు వారికి చేదోడు వాదోడుగా ఉండేవారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల్లో ఆదరణ లభించడంతో ఆయన ఈ రికార్డును సొంతం చేసుకున్నారు. ఎన్నికల లెక్కింపు అనంతరం మండపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి డివిఎస్ ఎల్లారావు ఆయనకు మండపేట నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే గా ఎన్నికకావడం తో మండపేట నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. యువకులు మోటార్ సైకిల్ వాహనాలపై టిడిపి జనసేన బిజెపి జండాలను చేత భూమి వీధుల్లో చక్కర్లు కొట్టారు. కాగా పోలీసులు విజ్ఞప్తి మేరకు ఊరేగింపులు నిర్వహించడం మానుకోవాలని ఎమ్మెల్యే స్వయంగా విజ్ఞప్తి చేశారు. ధ్రువీకరణ పొందే కార్యక్రమంలో మండపేట మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు వర ప్రకాష్, టిడిపి నాయకులు రెడ్డి ప్రసాద్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.




## తమిళిసై తలరాత తలకిందులు !

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ లోక్ సభ ఎన్నికల్లో ఘోరపరాజయం పాలయ్యారు. ఎన్నికలకు ముందు గవర్నర్ పదవికి రాజీనామా చేసి ఆమె బీజేపీ తరపున చెన్నై సౌత్ నియోజకవర్గం నుండి పోటీకి దిగింది. ఇక్కడ పోటీచేసిన డీఎంకే అభ్యర్థి సుమతి తంగపాండియన్ 108163 ఓట్లతో విజయం సాధించింది. డీఎంకేకు 289676 ఓట్లు సాధించగా, తమిళిసై 181513 ఓట్లకు పరిమితం అయింది. తమిళనాడులో అందరి దృష్టిని ఆకర్షించిన మరో నియోజకవర్గం కోయంబత్తూరు. ఇక్కడి నుండి పోటీ చేసిన తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై 334695 ఓట్లు సాధించాడు. డీఎంకే అభ్యర్థి గణపతి రాజ్ కుమార్ 418825 ఓట్లు సాధించి 84130 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించాడు.

## కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి ఘన విజయం

### ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు




**అమలాపురం విశ్వం వాయిస్ న్యూస్ :**
భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్రాలలో గణ విజయం సాధించిన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం సంబరాలు మిన్నంటాయి, భారత ప్రధాని నరేంద్ర మోడీ విన్నపం మేరకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు దీపాలు వెలిగించి స్వీట్స్ పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యాళ్లా దొరబాబు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి ఘన విజయం సాధించడం అలాగే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు మరియు ఎన్డీఏ అభ్యర్థులు ముఖ్యం ముఖ్యంగా తెలుగుదేశం జనసేన అభ్యర్థులు ఘనవిజయం సాధించడం పై దొరబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఆర్ వి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి పార్టీ కి 8 స్థానాలను సాధించడం అలాగే ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్, నారీ మహిళ శక్తి రాష్ట్ర కన్వీనర్ చిట్టూరి రాజేశ్వరి, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నందూరి శ్రీరామ్ , యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, యువర్ మోర్చాఆర్టిఏ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎల్లమెల్లి నాగ సుధా కొండలరావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలకమర్రి కస్తూరి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు విల్ల దొరబాబు, అల్లవరం మండల అధ్యక్షుడు సుంకర సాయి, అమలాపురం పట్టణ అధ్యక్షుడు వెంపరాల భాస్కర శాస్త్రి, పట్టణ ఉపాధ్యక్షుడు బండి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తూరి గణేష్ , చీమకుర్తి లీలా కృష్ణమూర్తి, కొత్తపెల్లి వంశీ, కుడిపూడి వెంకట్, మేకల చంటి, దేగల వెంకటరామన్ పాల్గొన్నారు.

## జనసేన విజయకేతనం

### పోటీ చేసిన అన్ని చోట్ల గెలుపు



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ఎన్నికల్లో ఒకే ఒక్క సీటు గెలిచిన జన సేన పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచింది. రాష్ట్రం లో రెండు పార్లమెంటు, 21 అసెంబ్లీ స్థానాలు గెలుచుకుని చరిత్ర సృష్టించింది. మచిలీపట్నం ఎంపీబాలశౌరి 2, 23, 699 మెజార్టీ సాధించారు. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ 2, 29, 699 మెజార్టీ పొందారు. తూర్పు గోదావరి జిల్లా లోని పిఠాపురం లో పోటీ చేసిన పవన్ కళ్యాణ్ 70, 279 భారీ మెజార్టీ సొంతం చేసుకున్నారు. కాకినాడ రూరల్ లో పంతం నానాజీ 69, 721 మెజార్టీ పొందారు.పి. గన్నవరం లోగిడ్డి సత్యానా రాయణ 33, 367 మెజార్టీ దక్కించుకున్నారు. రాజోలు దేవ వరప్రసాద్ 37, 935 మెజార్టీ సాధించారు. రాజానగరం బత్తుల బాలరమకృష్ణ 34,049 మెజార్టీ కైవసం చేసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం లో బోలిశెట్టి శ్రీనివాస్ 61, 510 మెజార్టీ పొందారు. నిడదవోలు కందుల దుర్గేశ్ 33, 304 మెజార్టీ సాధించారు. ఉంగుటూరు ధర్మరాజు 44, 107 మెజార్టీ పొందారు. పోలవరంలో చిర్రి బాలరాజు7, 935 ఓట్లు మెజార్టీ సాధించారు. భీమవరంలో అంజిబాబు 66, 974 మెజార్టీ సాధించారు. నరసాపురంలో బొమ్మిడి నాయకర్ 49, 738 ఓట్లు పొందారు.కృష్ణ, గుంటూరు జిల్లాల నుండి అవనిగడ్డ లో మండలి బుద్ధ ప్రసాద్ 46, 434 మెజార్టీ పొందారు. తెనాలిలో నాదెండ్ల మనోహర్ 48, 112 మెజార్టీ సాధించారు.ఉత్తరాంధ్ర జిల్లాలు పెందుర్తి లో పంచకర్ల రమేష్ బాబు 81, 870 రికార్డు మెజార్టీ దక్కించుకున్నారు. యలమంచిలి లో సుందరపు విజయ్ కుమార్ 48,414 మెజార్టీ పొందారు.అనకాపల్లి కొణతాల రామకృష్ణ 65,764 మెజార్టీ సాధించారు. వైజాగ్ సౌత్ లో వంశీ కృష్ణ యాదవ్ 64,594 మెజార్టీ పొందారు. నెల్లిమర్లలో లోకం మాధవి 39, 829 మెజార్టీ సాధించారు. పాలకొండలో నిమ్మక జయకృష్ణ13, 291 ఓట్లు మెజార్టీ పొందారు. రాయలసీమ జిల్లాలలో తిరుపతి నుండి ఆరణి శ్రీనివాస్ 62,500 మెజార్టీ సాధించారు.రైల్వే కోడూరులో ఆరవ శ్రీధర్ 11,101 మెజార్టీ సాధించారు.

# టిడిపి కే మండపేట పట్టం...

## ఆది నుంచి అదే జోరు సైకిల్ హెూరు,రికార్డు సృష్టించిన మెజార్టీ

**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:-**
మండపేట నియోజకవర్గ ప్రజలు టిడిపికి పట్టం కట్టారు. రాష్ట్రంలోనే మండపేటకు ఆది నుంచి టీడీపీకి కంచుకోట అనే నానుడి ఉంది. ఎన్టీఆర్ టిడిపి ఏర్పాటు చేసిన అనంతరం అప్పటి ఆలమూరు నియోజక వర్గ పరిధి లో జరిగిన 1983, 1985 ఎన్నికల్లో టిడిపి కైవసం చేసుకుంది. 1989లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. 1994 ఎన్నికల్లో తిరిగి టిడిపి నియోజకవర్గాన్ని గెలుచుకుంది. 99 ఎన్నికల్లో కూడా టిడిపి గెలిచింది. 2004లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. 2009లో మండపేట నియోజవర్గం ఏర్పడింది. అప్పటినుంచి వరుసగా 2009, 2014, 2019, 2024 లలో టిడిపి నియోజకవర్గాన్ని కైవసం చేసుకుంది. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మండపేటను టిడిపికి కంచు కోటగా తీర్చిదిద్దారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా టిడిపికే మెరుగైన ఫలితాలు వచ్చేలా చేశారు. 2021 లో జరిగిన స్థానిక ఎన్నికల్లో మాత్రం వైసిపి ఇక్కడ జెండా ఎగరవేసింది. దీంతో 2024 లో మండపేట ను ఎలాగైనా కైవసం చేసుకోవాలని వైసిపి వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. అయినప్పటికీ టిడిపి ఇక్కడ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తిరిగి తన స్థానాన్ని దక్కించుకుంది. అప్పటి ఆలమూరు, ఇప్పటి మండపేట అసెంబ్లీ చరిత్రలో ఒక్క సంగీత వేంకట రెడ్డి మినహా ఎమ్మెల్యే లు గా పనిచేసిన వల్లూరి నారాయణరావు, వివి ఎస్ ఎస్ చౌదరి, బిక్కిన



కృష్ణార్జున చౌదరి, వేగుళ్ళ జోగేశ్వరరావు లు మండపేట టౌన్ కి చెందిన కమ్మ సామాజిక వర్గీయులే కావడం విశేషం. కాగా ఈ ఎన్నికల్లో వైసిపి ఓటమీ కి పలు కారణాలు విశ్లేషిస్తున్నారు.ప్రధానంగా మండపేట నియోజకవర్గాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విలీనం చేయడానికి ఇక్కడి ప్రజలు ఆమోదించలేదు. తమను రాజమండ్రిలో కలపాలని ఉద్యమాలు కూడా చేశారు. వీటన్నిటిని వైసిపి ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. దీనికి తోడు ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీచాయి.ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను ప్రతిపక్షాలు బలంగా ప్రచారం చేశాయి. స్థానికేతర నినాదం పనిచేసింది. దీంతో గతంలో ఎప్పుడూ లేనివిధంగా 44,434 ఓట్ల మెజార్టీతో సమీప ప్రత్యర్థి వైసీపీకి చెందిన తోట త్రిమూర్తులపై ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విజయ బావుటా ఎగురవేశారు. గతంలో గతంలో ఉన్న ఆలమూరు నియోజకవర్గం, 2009లో ఏర్పడిన మండపేట నియోజకవర్గంలో ఈ స్థాయి మెజార్టీ నమోదు కాలేదు. గతంలో 2014లో జోగేశ్వరరావుకు 36వేల 401 మెజార్టీ వచ్చింది. ఆ మెజార్టీని ఆయనే తిరగరాశారు. కాగా మండపేట నియోజకవర్గం లో అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు ఇలా వున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి కామన ప్రభాకరరావు కు 1484 ఓట్లు పడ్డాయి. స్వతంత్ర అభ్యర్థిగుర్రపు కొట్టయ్య కు 453 పడ్డాయి. టిడిపి కూటమి అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరరావు కు 1,16,309 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి తోట త్రిమూర్తులు కు 71,874 ఓట్లు పడ్డాయి. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లా చిన్నారావు కు 293 ఓట్లు వచ్చాయి. నవతరం పార్టీ అభ్యర్థి నందికోళ్ల రాజు కు131 ఓట్లు పడ్డాయి. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి సాదే డేవిడ్ రాజు కు 120 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థులు కోన సూర్యభస్కరరావు 103 ఓట్లు,మందపల్లి రవి కి101 ఓట్లు,రాయుడు శ్రీనివాస్ కు140 ఓట్లు,కోన వీర వెంకట సత్యనారాయణ 157 ఓట్లు,కోన శ్రీకృష్ణ కు 152 ఓట్లు,మార్ని సత్యనారాయణ కు 1161 ఓట్లు,నోటా కు 1568 ఓట్లు వచ్చాయి.

# వైఎస్సార్ పోయి.. ఎన్టీఆర్ వచ్చే..

## హెల్త్ వర్సిటీ పేరు మార్పు!




**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్** విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మారుస్తూ.. వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం 2022-23 మధ్య తీవ్ర స్థాయిలో వివాదం అయిన విషయం తెలిసిందే. మహా నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి గౌరవాన్ని సమున్నతం గా చాటి చెప్పిన అన్నగారి పేరును మార్చడంపై తెలుగు నేలఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాదు.. అసలు విజయవాడకు ఆరో గ్య, వైద్య విశ్వవిద్యాలయం అనేది ఎన్టీఆర్ హయాంలోనే తీసుకువచ్చారని.. అందుకే దానికి గుర్తుగా యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టారని అప్పట్లో చంద్రబాబు కూడా చెప్పారు. అయితే..వైసీపీ ప్రభుత్వం కనీసం ఎవరి మాటనూ వినిపించుకోలేదు. తాను పట్టిన కుందేలుకు మూడు కాళ్లే అన్నట్టుగా.. ఎన్టీఆర్ పేరు మార్చి.. దివంగత సీఎం వైఎస్ ఆర్ పేరును జోడించారు. రాత్రికి రాత్రి తీసుకున్న నిర్ణయాన్ని తెల్లవారి కేబినెట్‌లో ఆమోదించి.. నిర్ణయం ప్రకటించారు. అనంతరం. మూడు దశాబ్దాలకు పైగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరున్న ఈ యూనివర్సిటీకి వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు పెట్టారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన వారిని.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారినికూడా.. అరెస్టు చేశారు. కేసులు పెట్టారు. ఇక, తాజాగా ఏపీలో జరిగిన ఎన్నికల్లో వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోయి.. టీడీపీకూటమి ప్రభంజన విజయం దక్కించుకున్న దరిమిలా.. టీడీపీ శ్రేణులు తిరిగి ఈ విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు పెట్టాలన్న డిమాండ్‌ను తెరమీదికి తెచ్చారు. అంతేకాదు.. ఒకవైపు కౌంటింగ్ ఫలితాలు వస్తున్న సమయంలోనే ఇక్కడ వైఎస్ ఆర్ పేరు ధ్వంసం చేయడం చూస్తే.. ఈ పేరు మార్పుపై ఎన్టీఆర్ అబభిమానులు.. ఒకప్పటి విద్యార్థులు ఎంత ఆగ్రహంతో ఉన్నారో అర్థమవుతుంది. ఎన్టీఆర్ పేరు తిరిగి ఈ విశ్వవిద్యాలయానికి పెట్టాలనే డిమాండ్ తో %-% వైఎస్ ఆర్ %-% స్టీల్ పేరును తీసేశారు. అంతేకాదు.. సిమెంటు కట్టడాన్ని కూడా తొలగించారు. ఏదేమైనా.. జగన్ తీసుకున్న వివాదాస్పద నిర్ణయంతో అటు ఆయన అవమాన పడడమే కాకుండా.. దివంగత వైఎస్సార్ పేరుకు కూడా మచ్చ తెచ్చారనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

# ఏపీలోనే గాజువాక రీసౌండ్



**గాజువాక, విశ్వంవాయిస్ న్యూస్ :** హోరాహోరీ పోరు అని అంతా అనుకుని బరిలోకి దిగితే అది ఏకపక్షం పోరుగా మారింది. అదేమిటో గాజువాక అంటేనే కెవ్వు కేక మరి. ఆ రీసౌండ్ ఏపీ అంతా మోత మోగుతుంది. 2019లో పవన్ కళ్యాణ్ గాజువాకలో పోటీ చేసినపుడు ఉన్న హడావుడి ఆ సౌండే వేరబ్బా అనుకుంటే ఇపుడు దానిని మించిన సౌండ్ చేసింది. హోరాహోరీ పోరు అని అంతా అనుకుని బరిలోకి దిగితే అది ఏకపక్షం పోరుగా మారింది. ఏపీలో టీడీపీ కూటమి వార్ వన్ సైడ్ అన్నట్లుగా లాండ్ స్లైడ్ విక్టరీని నమోదు చేసింది. ఆ విజయ ప్రకంపనలు అంతటా మారుమోగాయి. అలా గాజువాకలో మెజారిటీ చూస్తే టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు ఏకంగా 94 వేల 58 ఓట్లుగా వచ్చింది. ఇది ఏపీలోనే అత్యధిక మెజారిటీ అని అంటున్నారు. ఇంతటి మెజారిటీ ఇప్పటిదాకా ఎవరికీ రాలేదు. ఆ ఘనతను పల్లా శ్రీనివాసరావు దక్కించుకున్నారు. ఇక రెండవ ప్లేస్ కూడా విశాఖ జిల్లాలోని భీమునిపట్నం దక్కించుకుంది. కూటమి తరఫున పోటీ చేసిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు 92 వేల 401 ఓట్లు దక్కాయి. ఆయన నామినేషన్ దాఖలు చేస్తూనే తన మెజారిటీ లక్షకు తగ్గదని ధీమాగా చెప్పారు. ఇపుడు దానికి దరిదాపులలో ఆయనకు వచ్చింది. భీమిలీ చరిత్రలో ఒకసారి 2014లో గంటాయే నలభై వేల దాకా భారీ మెజారిటీ సాధించారు. ఇపుడు దానిని తిరగరాస్తూ ఆయనే మరోసారి విజయ ఢంకా మోగించారు. ఏపీలో తొంబై వేలను పై దాటిన మెజారిటీలు చాలా మందికి ఈసారి వచ్చాయి. అందులో నారా లోకేష్ కూడా 91 వేలను దాటారు. చాలా మందికి అద్భుతమైన మెజారిటీలు రావడం విశేషం. అంతా కూడా అర లక్ష మెజారిటీలను ముప్పాతిక వేల మెజారిటీలను చాలా ఈజీగా తెచ్చేసుకున్నారు అంటే ఈసారి యాంటీ జగన్ ఫ్యాక్టర్ ఎంతలా పనిచేసింది అన్నది అర్థం అవుతోంది అని అంటున్నారు.

# ఆర్.ఆర్.ఆర్.. ఘన విజయం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీపై నిరంతర పోరాటం ద్వారా.. ప్రభుత్వ విధానాలను తప్పుబట్టడం ద్వారా.. నిత్యం మీడియాలో కనిపించిన కనుమూరి రఘురామకృష్ణరావు..ఉరఫ్ ఆర్ ఆర్ ఆర్.. తాజా ఎన్నికల్లో ఘన విజయం నమోదు చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆయన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఉండి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే. టీడీపీ తరఫున ఆయన బరిలో నిలిచారు. ఎన్నికల పోలింగ్‌కు కేవలం 22 రోజుల ముందు.. ఆయన బరిలోకి దిగారు. అయినప్పటికీ.. నాయకులను కార్యక ర్తలను కలుపుకొని వెళ్లారు. ఫలితంగా.. తాజా కౌంటింగ్‌లో ఆయన 56421 ఓట్ల మెజారిటీతో విజయం దక్కించుకున్నారు.

**ఎంపీ కావాలని :** కానీ, ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో రఘురామరాజు ఎంపీ సీటు కోసం ప్రయత్నించారు. తాను గత 2019 ఎన్నికల్లో గెలిచిన నరసాపురం స్థానం నుంచే ఈ సారి కూడా విజయం దక్కించుకోవాలని భావించారు. అయితే.. వైసీపీతో విభేదించిన దరిమిలా.. ఆయన ఆ పార్టీకి రాం రాం పలికారు. ఈ క్రమంలో తనకు కూటమి పార్టీలైన బీజేపీ నుంచి సీటు వస్తుందని ఆశించారు. చివరి నిముషం వరకుఎదురు చూశారు. కానీ, బీజేపీ ఆయనకు టికెట్ ఇవ్వలేదు. కనీసం పార్టీలోకి కూడా ఆహ్వానించలేదు. దీంతో ఈ వ్యవహారం అప్పట్లో వివాదానికి కూడా దారితీసింది. చివరకు చంద్రబాబు జోక్యంతో నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన తర్వాత.. ఉండి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేను తప్పించి మరీ రఘురామకు టికెట్ ఇచ్చారు. అప్పటికే మంతెన రామరాజుకు ఈ టికెట్ కేటాయించారు. అయితే.. ఆయనను సైతం తప్పించి.. చంద్రబాబు రఘురామకు టికెట్ ఇచ్చారు. దీంతో అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ రఘురామ తాజా ఎన్నికల్లో విజయం సాధించారు. ఇదిలావుంటే.. ఆయన వైసీపీ తరఫున 2019లో విజయం దక్కించుకున్నారు. కానీ, స్వల్ప కాలంలోనే ఆ పార్టీతో విభేదించి.. బయటకు వచ్చారు. తర్వాత ఆయనపై సీఐడీ పోలీసులు కేసులు పెట్టడం, కొట్టడం కూడా.. వివాదానికి, న్యాయ పోరాటానికి దారి తీసింది.

# మోడీకి దీదీ దెబ్బ..



**పశ్చిమ బెంగాల్ :** రాజకీయాల్లో వ్యూహ ప్రతివ్యూహాలు కామనే. అధికార పార్టీని దెబ్బకొట్టేందుకు ప్రత్యర్థులు తమకు ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటారు. ఈ క్రమంలో ఎంత చేయాలో అంతా చేస్తారు.అయితే.. ప్రత్యర్థుల వ్యూహాలను పసిగట్టి ఎప్పటికప్పుడు వాటిని ఛేదించుకుంటూ.. ముందుకు సాగాల్సిన అవసరం అధికార పార్టీల లక్ష్యం కావాలి. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంపూర్ణంగా విజయం దక్కించుకున్నారు. రాష్ట్రంలోని 42 పార్లమెంటు స్థానాల్లో కనీసం 40 దక్కించుకునేందుకు బీజేపీ ఎత్తుగడ వేసింది. ముఖ్యంగా బీజేపీ పాలనపై నిప్పులు చెరిగే మమతా బెనర్జీకి ఎక్కడొ ఒక చోట భారీ షాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్న బీజేపీ నేతలు, ముఖ్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా వంటివారు కత్తికట్టినట్టు వ్యవహరించారు. మణిపూర్ లో నెలల తరబడి విధ్వంసం జరిగినా పట్టించుకోని వారు.. ఇక్కడి సందేశ్‌ఖాళీలో జరిగిన ఘటన పై పెద్ద ఎత్తున రాజకీయం చేశారు. సీబీఐ పంపించారు. అలానే టీచర్ పోస్టుల భర్తీ విషయంలో జరిగిన కుంభకోణాన్ని కూడా.. పెద్ద ఎత్తున రాజకీయంగా వాడుకున్నారు. మొత్తంగా వారి టార్గెట్ అయితే.. 30 - 40 సీట్లు. అయితే.. బీజేపీ వ్యూహాలను ఎప్పటికప్పుడు కనిపెట్టడంతోపాటు వాటిని బలంగా ఎదుర్కొనేందుకు మమత ప్రయత్నించారు. బీజేపీ మత రాజకీయాలను ప్రధానంగా ఆమె తన ప్రచారంలో అస్త్రంగా చేసుకున్నారు. అంతేకాదు.. మోడీ ధనికులను మరింత ధనికులుగా చేశారని.. రాష్ట్రంలో గవర్నర్ పాలన ద్వారా.. ప్రజాప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నారని కూడా.. ప్రజల్లోకి వెళ్లారు. మొత్తానికి ఐప్యాక్ కనుసన్నల్లో మమత దూకుడు జోరుగాసాగింది. పలితంగా ఎగ్జిట్ పోల్స్ సర్వేలను తోసి పుచ్చి మరీ.. ఇప్పుడు మమత పార్టీ తృణమూల్ పార్లమెంటు స్థానాల్లో దూకుడుగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం కటపటి వార్తలు అందేసరికి 30 - 34 స్థానాల్లో మమత పార్టీ పుంజుకుంది. ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇక, ఎగ్జిట్ పోల్స్ మాత్రం గత శనివారం.. ఇక్కడ మమత పార్టీకి వ్యతిరేకంగా సర్వేలు ఇచ్చాయి. ఒక్కమ మమతే కాదు.. కాంగ్రెస్ కూటమికి కూడా.. జాతీయ మీడియా సర్వేలు.. అననుకూలంగానే ఫలితాలు ప్రకటించాయి. అయితే.. వాటిని ఛేదించుకుని మరీ మమత ముందుకు సాగుతున్నారు. కాగా.. రేపు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియాకూటమి అధికారంలోకి వచ్చే పరిస్థితి ఉంటే.. మమత మద్దతు అత్యంత కీలకం కానుండడం గమనార్హం.

# సునామీకి ఎదురీదిన ఒకే ఒక్కడు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో ఓటర్లు సృష్టించిన సునామీలో వైసీపీ నాయకులు, ఉద్ధండ నేతలు కూడా.. కొట్టుకుపోయారు. మంత్రి బొత్స సత్యనారా యణ కుటుంబ సమేతంగా మొత్తం మట్టికరిచారు. టీడీపీ కూటమి ప్రభంజనానికి చెట్టుకొకరు పుట్టకొకరు అన్నట్టుగా మంత్రులు ఘోర పరాజయం పాలయ్యారు. ఎవరూ మిగలరా? అన్నట్టుగా సృష్టించిన ఈ సునామీలో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నుంచి బూడి ముత్యాలనాయకుడు, ఆదిమూలపు సురేష్, తానేటి వనిత, ఉష శ్రీచరణ్, విడదల రజనీ, పినిపే విశ్వరూప్, చెల్లుబోయి న వేణు.. ఇలా ఉన్న మంత్రులు అందరూ కూటమికి అనుకూలంగా ప్రజలు కురిపించిన ఓట్ల వర్షానికి గల్లంతయ్యారు. అయితే.. ఇంత సునామీలోనూ..వైసీపీ అధినేత జగన్ విజయం దక్కించుకున్నారు.ఆయనతోపాటు.. ఓడి గెలిచిన చందంగా .. అతి కష్టం మీద పుంగనూరు నుంచి మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక్కరు మాత్రమే విజయం దక్కించుకున్నారు. ఇక్కడ బలమైన పోటీ ఏర్పడింది. ప్రతి రౌండ్‌లోనూ మెజారిటీ మారిపోయింది. ఒకానొక దశలో పెద్దిరెడ్డి కూడా ఓటమి అంచుల్లోకి వెళ్లిపోయారు. బోడే రామచంద్రయాదవ్ బీసీవై తరఫున బలమైన పోటీ ఇచ్చారు. ఇక, టీడీపీ నేత.. చల్లా రామచంద్రారెడ్డి కూడా.. నువ్వా.. నేనా అన్నట్టుగా పోరాటం చేశారు. మొత్తంగా మంగళవారం ఉదయం నుంచి హోరాహోరీగా సాగిన పుంగనూరు ఫైట్‌లో పెద్దిరెడ్డి విజయం దక్కించుకున్నారు. ఈయనకు నిజానికి బలమైన కోటరీ ఉంది. అయినా.. కూడా.. ఈ సారి పెద్ద ఎత్తున పోటీ ఏర్పడింది. ఇక్కడ పెద్దిరెడ్డిని ఓడించేందుకు పలు శక్తులు చేతులు కలిపాయి. అయినప్పటికీ.. వాటిని ఛేదించుకుని.. చివరి రెండు మూడు రౌండ్లలో ఆధిక్యతను ప్రదర్శించారు. 6538 ఓట్ల మెజారిటీతో బతుకు జీవుడా అనుకుంటూ.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజయం దక్కించుకున్నారు. మొత్తంగా జగన్ కేబినెట్‌లోని మంత్రుల్లో పెద్ది రెడ్డి ఒక్కరే విజయం దక్కించుకోవడం గమనార్హం.

# ఉత్తరాంధ్రాలో రెండంటే రెండు !




**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇది ఊహకు అందని ఫలితం. ఇది కలలో సైతం ఊహించని పతనం. వైసీపీ గురించి చెప్పాలంటే ఈ రెండు మాటలే వాడాలి. ఉత్తరాంధ్రాలో వైసీపీకి రెండంటే రెండు సీట్లు మాత్రమే జనాలు ఇచ్చారు. గుడ్డిలో మెల్ల అన్నట్లుగా అరకు ఎంపీ సీటు దక్కింది. అంతకు మించి ఇవ్వలేమని ఈ నేల తేల్చి చెప్పేసింది. ఉత్తరాంధ్రాలో వైసీపీ 2019 ఎన్నికల్లో మొత్తం 34 అసెంబ్లీ సీట్లకు గానూ 28ని గెలుచుకుని సత్తా చాటింది. అది అప్పటిదాకా ఏ రాజకీయ పార్టీకి దక్కని రికార్డు. ఇపుడు కూడా రెండు సీట్లలో మరో రికార్డు వైసీపీ సృష్టించింది. ఇది కూడా ఏ రాజకీయ పార్టీకీ అందని రికార్డే. కనీసం 2019 లో మాదిరిగా అయినా జిల్లాకు మూడు వంతున తొమ్మిది సీట్లను అయినా వైసీపీ గెలుచుకోలేకపోయింది. ఆ రెండూ కూడా పాడేరు, అరకు. ఈ సీట్లు వైసీపీకి 2014 నుంచి కాసుకుని వస్తున్నాయి. ఎవరు ఏమి చేసినా ఎంతలా హ్యాండ్ ఇచ్చినా అరకు పాడేరు మాత్రం వైసీపీకి అండగా నిలబడి ఆ మాత్రం పరువు కాపాడాయని అంటున్నారు. అలాగే అరకు ఎంపీ సీటుని వరసగా గెలుచుకోవడం మూడోసారి. అలా ఈ మూడు చోట్లా హ్యాట్రిక్ విజయం వైసీపీకి దక్కింది అని సంబరపడాలో లేక మొత్తానికి మొత్తం ఉత్తరాంధ్రా ఊడ్చిపెట్టుకుని పోయిందని చింతించాలో అర్థం కాని పరిస్థితి అని అంటున్నారు. గత ఎన్నికల్లో విజయనగరం జిల్లాలో మొత్తం తొమ్మిది అసెంబ్లీ సీట్లను స్వీప్ చేసి పారేసిన వైసీపీ ఈసారి ఆ క్రెడిట్ ని కూటమికి ఇచ్చింది. అలాగే శ్రీకాకుళంలో ఉన్న పది సీట్లకు ఎనిమిదింటిని గెలిచి టీడీపీ కంచుకోటలో పాగా వేశామన్న ఆనందాన్ని అయిదేళ్ళకే ఆవిరి చేసుకుని ఆ జిల్లానూ స్వీప్ చేసే చాన్స్ అదనంగా ఇచ్చింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న పదిహేను అసెంబ్లీ సీట్లలో మాత్రం రెండు వదిలేసి 13 సీట్లనూ అప్పగించేసింది. విశాఖ సిటీ అలాగే రూరల్ జిల్లాలు అన్న తేడా లేకుండా అన్ని చోట్లా వైసీపీ ఘోర పరాజయం మూటకట్టుకుంది. అలాగే ఉత్తరాంధ్రాలో అయిందింట నాలుగు ఎంపీ సీట్లను కూడా వైసీపీ కోల్పోయింది. గతసారి నాలుగు గెలిస్తే ఈసారి ఒక్కటే దక్కింది.

# జాతకాలు మానేసిన వేణు స్వామి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని, జగన్ మరోసారి సీఎం అవుతారని ఆస్ట్రాలజర్ వేణు స్వామి బల్లగుద్ది మరీ చెప్పిన సంగతి తెలిసిందే. జాతకాల ప్రకారం ఆయన ముఖ్యమంత్రి కావడం ఖాయమని వేణు స్వామి ప్రిడిక్ట్ చేశారు. గతంలో నాగ చైతన్య, సమంత విడిపోతారని కూడా వేణు స్వామి చెప్పిన జోస్యం నిజం కావడంతో ఆయన చెప్పినట్లు జగన్ గెలుస్తారని వైసీపీ అభిమానులు అనుకున్నారు. కానీ, ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కూడా దక్కుతుందో లేదో అన్న రీతిలో వైసీపీ ఘోర పరాజయం దిశగా వెళుతున్న నేపథ్యంలో వేణు స్వామి సంచలన ప్రకటన చేశారు. జగన్ విషయంలో తన ప్రిడిక్షన్ తప్పు కావడం వల్ల ఈ రోజు నుంచి రాజకీయ నాయకులు, సినీ రంగానికి, క్రికెట్ కు, సెలబ్రిటీలకు చెందిన వ్యక్తుల గురించిన వ్యక్తిగతమైన జాతకాలు విశ్లేషించబోతనని ప్రకటించారు. జగన్ గెలుస్తారనన్న తన ప్రిడిక్షన్ తప్పయిందని, చంద్రబాబు జాతకం విషయంలో తన అంచనా తప్పయిందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని వేణు స్వామి అన్నారు. ఇకపై, పబ్లిక్ ప్లాట్ ఫారమ్ లో క్రికెటర్లు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీల వ్యక్తిగత జాతకాలు విశ్లేషించబోనని అన్నారు. తన ప్రిడిక్షన్ తప్పయినందు వల్ల తనను ట్రోల్ చేసేవారిని తాను ఆపబోనని, వారి ఇష్టమని అన్నారు. అయితే, తనకు అండగా నిలిచి తన జాతకాన్ని నమ్మేవారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఏది ఏమైనా ఎన్నికలకు ముందు చాలా కాన్ఫిడెంట్ గా జగన్ సీఎం అవుతారని జాతకం చెప్పిన వేణు స్వామి..జగన్ సీఎం కారని తెలిసిన వెంటనే జాతకాలు చెప్పడం నుంచి తప్పుకోవడం హాట్ టాపిక్ గా మారింది. ఇక, తాజా ఫలితాల నేపథ్యంలో వేణు స్వామిపై ఓ రేంజ్ లో ట్రోలింగ్ జరుగుతోంది. గతంలో వేణు స్వామి చేసిన వ్యాఖ్యల వీడియోలను నెటజన్లు పోస్ట్ చేసి మీమ్స్ తో సెటైర్లు వేస్తున్నారు. జగన్ గెలిచే అవకాశాలున్నాయని చెప్పడం వేరని, కానీ, జగన్ గెలుపు పక్కా అంటూ ఓవర్ కాన్ఫిడెన్స్ తో వేణు స్వామి మాట్లాడిన వైనం సరి కాదని ట్రోల్ చేస్తున్నారు. జగన్ సీఎం కావడం, ఆయన జాతకం ఏమో గానీ, వైసీపీ దెబ్బకు, జగన్ దెబ్బకు వేణు స్వామి జాతకం మారిపోయిందని చురకలంటిస్తున్నారు.

# జగన్ టీంలో నోరున్న వారేరీ ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జగన్ టీం అంటే చాలా పెద్దది. 2014లో 67 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే అందులో నోరున్న గొంతులు చాలా ఎక్కువగా ఉండేవి. వారంతా అసెంబ్లీలో అధికార టీడీపీని ధీటుగా ఎదుర్కొనేవారు. అలా జగన్ కి శ్రమ లేకుండా చేశారు. ఇక 2019లో అయితే ఏకంగా 151 మంది ఎమ్మెల్యేలు జగన్ సైన్యంగా ఉండేవారు. సభ అంతా వారే కనిపించేవారు. చాలా బిగ్ షాట్స్ బిగ్ సౌండ్స్ ఉండేవి. సాధారణంగా ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి పెద్ద గొంతుకలు చాలా కావాలి. అధికార పక్షం ఎంతసేపూ బుల్డోజ్ చేసుకుంటూ పోతుంది. అలాంటి టైం లో స్పీకర్ పోడియం వరకూ వెళ్లాలి. సభలో నిరసనలు ఉంటాయి. చర్చల సందర్భంగా ఆవేశ కావేశాలు ఉంటాయి. ఇవన్నీ రక్తి కట్టించాలంటే ముందు ఎమ్మెల్యేల సంఖ్య ఎక్కువగా ఉండాలి. ఒకవేళ తగ్గినా ధాటీగా అధికార పక్షం మీద విరుచుకు పడే వారు కావాలి. కానీ ఏపీ అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యే తీరు చూస్తే చాలా చిన్న టీం గా చెప్పుకోవాలి. కేవలం పదకొండు మంది మాత్రమే వైసీపీ తరఫున గెలిచారు. వీరంగా టీడీపీ కూటమి సృష్టించిన సునామీ నుంచి బయటకు వచ్చిన వారు. ప్రతిపక్ష నేతగా జగన్ ఉన్నా ఉప నేతలు ఉండాలి. సభలో అంశాల మీద మాట్లాడాలి. ఇక వైసీపీ నుంచి గెలిచిన పదకొండు మంది ఎమ్మెల్యేల లిస్ట్ చూస్తే వైఎస్ జగన్ (పులివెందుల) పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (పుంగనూరు), దాసరి సుధ ( బద్వేల్ ), వై బాలనాగిరెడ్డి (మంత్రాలయం), బూసినే విరూపాక్షి ( అలూరు), శివప్రసాదరెడ్డి (దర్శి), తాటిపర్తి చంద్రశేఖర్ ( ఎర్రగొండపాలెం), రేగం మత్స్య లింగం ( అరకు), మత్స్యరాస విశ్వేశ్వరరాజు ( పాడేరు ), ఆకేపాటి అమరనాథరెడ్డి (రాజంపేట), పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి (తంబళ్ళపల్లి). వీరిలో ఎవరు అధికార పక్షం మీద ధీటుగా విమర్శలు చేసి సభలో నెగ్గుకుని వస్తారు అన్నదే చర్చకు వస్తున్న విషయం. జగన్ ఎటూ పోరాడతారు.ఆయన తరువాత మరి కొందరు కూడా ఉండాలి కదా. అయితే ఇందులో మిగిలిన వారు కూడా ఇప్పటి నుంచే ప్రిపేర్ కావాల్సి ఉంటుంది. అయితే ఈ టీం లో ముగ్గురు కొత్తగా సభకు వచ్చిన వారు కావడంతో వారికి కూడా ట్రైనింగ్ ఇప్పించి బాహుబలి లాంటి అధికార పక్షం మీద పోరాటం చేసేలా చూడాల్సి ఉంది.

# ముద్రగడ 'పేరు' మార్చుకుంటాడా ?



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్నికల ప్రచారం చివరిరోజు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వంగా గీతను గెలిపిస్తే ఉప ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను ఓడించి ఇంటికి పంపుతాం. ఒకవేళ ఓడించి పంపకపోతే తన పేరు ముద్రగడ పద్మనాభం కాదు పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటానని' కొన్నాళ్ల క్రితం కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం సవాల్ విసిరారు. "మేం మీ బానిసలమా మీకు ఓటేయడానికి ? పవన్ సమస్యలు, పద్ధతులు తెలుసుకుని మాట్లాడాలి. నోరుంది, ముఖానికి రంగుందని ఏది పడితే అది మాట్లాడితే చెల్లదు. పిఠాపురం నుంచి త్వరలో పవన్ ను తన్ని తరిమేస్తారు" అని అన్నాడు. ముద్రగడ సవాల్ నేపథ్యంలో ఈ రోజు వెల్లడైన ఫలితాలలో పిఠాపురంలో మరో రౌండ్ లెక్కింపు మిగిలి ఉండగా జనసేన అధినేత పవన్ కళ్యాన్ 67843 ఓట్ల ఆధిక్యంలో ఘన విజయం దిశగా ముందుకు సాగుతున్నాడు. పవన్ కు పోటీగా ఇక్కడ పవన్ సామాజికవర్గానికే చెందిన కాకినాడ ఎంపీ వంగా గీతను పోటీకి దింపారు. ఇక్కడ ఉన్న 75 వేల కాపు ఓట్లను చీల్చడం లక్ష్యం పెట్టుకున్నారు. ఎన్నికల ప్రచారం చివరిరోజు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వంగా గీతను గెలిపిస్తే ఉప ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారు. అయితే ఇక్కడ పవన్ గ్లామర్ ముందు జగన్ అఫర్ పనిచేయలేదు. పవన్ గెలుపు కోసం జబర్దస్త్ నటులతో పాటు, మెగా కుటుంబం పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. పవన్ గెలుపు నేపథ్యంలో ముద్రగడ స్పందన కోసం అందరూ ఎదురు చూస్తున్నారు.

సినీ వాయిస్ CINEMA

# కల్కికి హీరోయిన్ హ్యాండ్ ..?



హైదారాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ, కలకత్తా ఇలా అన్ని మేజర్ సిటీస్ లో కల్కి ప్రమోషన్స్ జరగనున్నాయని తెలుస్తుంది. 500 కోట్ల బడ్జెట్ తో ప్రభాస్ లీడ్ రోల్ లో తెరకెక్కిన సినిమా కల్కి. నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా మరో 23 రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా కాదు పాన్ వరల్డ్ వైడ్ గా సెన్సేషన్ సృష్టించాలని చిత్ర యూనిట్ రెడీ అవుతుంది. ఇప్పటికే బుజ్జిని పరిచయం చేసి సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టాడు నాగ్ అశ్విన్ ఇక మరోపక్క ఆల్ ఓవర్ ఇండియా ప్రమోషన్స్ కి రంగం సిద్ధం చేస్తున్నారు. హైదారాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ, కలకత్తా ఇలా అన్ని మేజర్ సిటీస్ లో కల్కి ప్రమోషన్స్ జరగనున్నాయని తెలుస్తుంది. ఈ ఏరియాల్లో రెండు చోట్ల భారీ ఈవెంట్ ని ఏర్పాటు చేసేలా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఐతే అంతా బాగానే ఉంది కానీ ప్రభాస్ కల్కిలో హీరోయిన్ గా నటిస్తున్న దీపికా పదుకొనె ఎక్కడ కనిపించట్లేదు ఏంటని రెబల్ ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. సినిమా ప్రమోషన్స్ లో హీరోయిన్ కూడా పాల్గొంటే చాలా బాగుంటుంది. ముఖ్యంగా దీపికా పదుకొనె మొదటిసారి తెలుగు సినిమాలో నటిస్తుంది. మరి ఈ సినిమాకు దీపికా ప్రమోషన్స్ కు టైం కేటాయించకపోవడం ఫ్యాన్స్ ని డిజప్పాయింట్ చేస్తుంది. %ూశ్రీంశీ =ఘుం% – నిశా ఎక్కించేలా నిక్కి అందాలు..! దీపికా ప్రస్తుతం బేబీ బంప్ తో ఉంది. ఈ టైం లో ప్రమోషన్స్ కి రావడం కష్టం. కానీ కల్కి ఈవెంట్స్ జరుగుతున్నా అసలు కనీసం సినిమాతో తనకు సంబంధం లేదన్నట్టు ప్రవర్తిస్తుంది దీపికా. ఇంతవరకు కల్కి సినిమా గురించి ఆమె ఎక్కడ నోరు విప్పలేదు. ఈవెంట్స్ లో పాల్గొనక పోయినా ఒక వీడియో బైట్ ఇచ్చినా బాగుంటుందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. రామోజి ఫిల్మ్ సిటీలో జరిగిన కల్కి ఈవెంట్ లో ప్రభాస్ మాత్రం గుర్తుంచుకుని మరీ దీపికాని ఆకాశానికి ఎత్తేశాడు. మరి అలాంటిది సినిమాకు భారీ రెమ్యునరేషన్ తీసుకుని పనిచేసిన హీరోయిన్ దీపికాకు ఆమాత్రం బాధ్యత లేకపోతే ఎలా అంటున్నారు ఆడియన్స్. మరి రాబోతున్న కల్కి ప్రమోషన్స్ లో అయినా సరే దీపికా పదుకొనె పాల్గొంటే బాగుంటుందని చెప్పొచ్చు. ప్రభాస్ కల్కి సినిమాటిక్ యూనివర్స్ లో చాలామంది తారలు ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తారని తెలుస్తుంది. నాగ్ అశ్విన్ ఈ సినిమాతో చాలా పెద్ద స్కెచ్ వేశాడని చెప్పొచ్చు.


## మృణాల్ మాట

# తప్పక తప్పట్లేదా..?



సినిమాల్లోకి వస్తున్నాం అంటేనే అక్కడ కొన్ని పరిస్థితులకు తలొగ్గక తప్పదని తెలిసిందే. గ్లామర్ ఫీల్డ్ లో అన్ని మనకు నచ్చినట్టు.. మనకు కలిసి వచ్చేట్టు జరుగుతాయని చెప్పడం కష్టం. అందుకే చాలా మంది సినిమాల్లోకి వెళ్తా పేరెంట్స్ ముందే నో చెప్పేస్తుంటారు. కొంతమంది మాత్రం కొన్ని కండీషన్స్ తో ఓకే చెబుతారు. బాలీవుడ్ లో సినిమాలు చేసి ఆ తర్వాత టాలీవుడ్ షిఫ్ట్ అయ్యి ఇక్కడ సక్సెస్ ఫుల్ కెరీర్ కొనసాగిస్తున్న మృణాల్ ఠాకూర్ కి కూడా ఇంట్లో వాళ్లు కండీషన్స్ పెట్టారట. ముందు సీరియల్స్ లో నటించి ఆ తర్వాత సినిమాల్లో ఛాన్స్ అందుకున్న మృణాల్ సీతారామం తో తెలుగు ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో అమ్మడికి ఇక్కడ సూపర్ క్రేజ్ ఏర్పడింది. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న చేసిన మృణాల్ ఆ సినిమాతో కూడా డీసెంట్ హిట్ అందుకుంది. ఇలా చేసిన రెండు సినిమాలతో అమ్మడు సూపర్ పాపులర్ అయ్యింది. ఇక థర్డ్ మూవీ విజయ్ దేవరకొండతో ది ఫ్యామిలీ స్టార్ చేయదా అది కాస్త బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఐతే సినిమా ఫ్లాప్ అయినా మృణాల్ తనకు ఇచ్చిన పాత్రకు మంచి పర్ఫార్మెన్స్ ఇచ్చింది. ఇదిలా ఉంటే అమ్మడు బాలీవుడ్ లో ఎక్కువగా అవకాశాలు రావట్లేదని బాధపడుతుంది. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చే టైం లో బోల్డ్ పాత్రల్లో నటించనని తండ్రికి మాట ఇచ్చిందట మృణాల్ ఠాకూర్. ఐతే బాలీవుడ్ లో మాత్రం అమ్మడికి అలాంటి పాత్రలు రావడం వాటికి నో చెప్పడం జరుగుతుంది. తండ్రికి ఇచ్చిన మాట కోసం బోల్డ్ పాత్రల్లో నటించకూడదని ఫిక్స్ అయిన మృణాల్ ఇలానే ఉంటే కెరీర్ రిస్క్ లో పడుతుందని గుర్తించి మాట తప్పాలని ఫిక్స్ అయ్యిందట. ఈమధ్యనే బాలీవుడ్ లో ఒక సినిమా ఛాన్స్ రాగా అందులో ఒక రేంజ్ లో రెచ్చిపోవాల్సి ఉన్నా ఎలాంటి డౌట్ లేకుండా ఓకే చెప్పిందట అమ్మడు.

# నిశా ఎక్కించేలా నిక్కి అందాలు..!



సిల్వర్ స్క్రీన్ పై మెరవాలంటే ముందు తమని తాము అందంగా ప్రెజంట్ చేసుకోవాలన్నది ఫస్ట్ రూల్. తెర మీద అభినయంతో మెప్పించే వారి కన్నా అందంగా కనిపించి ప్రేక్షకుల హృదయాలను గెలిచే వారికే ఎక్కువ అవకాశాలు వస్తాయి. అందంగా ఉండి అభినయంలో కాస్త అటు ఇటుగా ఉన్నా కూడా యాక్సెప్ట్ చేస్తారు ఆడియన్స్. అందుకే ఈమధ్య యువ తారలంతా కూడా గ్లామర్ విషయంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా రెచ్చిపోతున్నారు. సినిమాల్లో ఇచ్చిన పాత్రల్లో చేయాల్సిన స్కిన్ షో చేయడం కామన్ అవ్వగా ఫోటో షూట్స్ లో దానికి మించి గ్లామర్ షోతో అదరగొట్టేస్తున్నారు. ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని మెప్పించడంలో ముందున్న వారిలో అందాల భామ నిక్కి తంబోలి కూడా ఉంటుంది. మ్యూజిక్ వీడియోస్ చేస్తూ పాపులర్ అయిన అమ్మడు తెలుగులో 3 సినిమాల్లో నటించింది. చీకటిగదిలో చితక్కొట్టుడు అనే సినిమాలో అమ్మడి గ్లామర్ షో ఆడియన్స్ ని అలరించింది. ఆ తర్వాత తిప్పరా మీసంలో నటించినా పెద్దగా వర్క్ అవుట్ కాలేదు. బిగ్ బాస్ సీజన్ 14 లో కంటెస్టెంట్ గా వెళ్లి రన్నరప్ గా నిలిచింది నిక్కి తంబోలి. సినిమాలు, మ్యూజిక్ వీడియోలతో ఎలాగైనా ఆడియన్స్ మనసులో రిజిస్టర్ అవ్వాలని అమ్మడు చేస్తున్న ప్రయత్నాలు సక్సెస్ అవుతున్నాయనే చెప్పాలి. ఇక లేటెస్ట్ గా అమ్మడు మరో క్రేజీ ఫోటో షూట్ తో మెస్మరైజ్ చేసింది. వెరైటీ అవుట్ ఫిట్ తో డిజైనర్ వేర్ లో అందాలు గుమ్మరిస్తూ అదరగొట్టేసింది నిక్కి తంబోలి. గ్లామర్ షో చేయడంలో అమ్మడి తర్వాతే ఎవరైనా అని అనిపించేలా సత్తా చాటుతుంది నిక్కి. నిక్కి తంబోలి లేటెస్ట్ ఫోటో షూట్ చూసిన ఆడియన్స్ అంతా క్రేజీ కామెంట్స్ పెడుతున్నారు. అందాలతో నిశా ఎక్కిస్తున్న నక్కి అంటూ చిలిపి కామెంట్స్ పెడుతున్నారు. గ్లామర్ లో స్టార్ హీరోయిన్ రేంజ్ కటౌట్ అయినా అవకాశాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. మరి నిక్కి తంబోలి చేస్తున్న ఈ స్కిన్ షోకి ఆమెకు అవకాశాల రూపంలో ఛాన్సులు వచ్చేలా చేస్తాయా అన్నది చూడాలి. నిక్కి రెచ్చిపోయి గ్లామర్ షో చేస్తే సోషల్ మీడియా అంతా సలాం కొట్టాల్సిందే అనేలా అమ్మడి లేటెస్ట్ ఫోటో షూట్ పిక్స్ వైరల్ గా మారాయి.

క్రీడా వాయిస్

# టీమిండియా ఓపెనర్‌గా విరాట్ కోహ్లీ..



టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా ఓపెనర్లుగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ బరిలోకి దిగే అవకాశం ఉందని మాజీ క్రికెటర్ వసీం జాఫర్ అన్నాడు. ఈ క్రమంలోనే వామప్ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్‌కు అవకాశం ఇవ్వలేదని చెప్పాడు. మెగా టోర్నీలో టీమిండియా బుధవారం ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన వసీం జాఫర్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'టీమిండియా ఓపెనర్లుగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బరిలోకి దిగుతారనుకుంటున్నా. ఈ క్రమంలోనే వామప్ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్‌కు అవకాశం ఇవ్వలేదనిపిస్తోంది. రిషభ్ పంత్, సూర్యకుమార్ యాదవ్ 3, 4 స్థానాల్లో బరిలోకి దిగే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ ఓపెనర్‌గా బరిలోకి దిగినా.. ఫస్ట్ డౌన్‌లో ఆడినా.. అతను పోషించే పాత్ర ఏం మారదు. అతను దూకుడుగా ఆడే ప్రయత్నం చేస్తాడు. ఐపీఎల్ తరహాలోనే దూకుడుగా ఆడుతూ మంచి ఆరంభాలు అందిస్తాడు. టీ20 ప్రపంచకప్‌ల్లో విరాట్ కోహ్లీకి మంచి రికార్డు ఉంది. తాజా టోర్నీలోనూ ఆ జోరును కొనసాగిస్తాడని ఆశిస్తున్నా.'అని వసీం జాఫర్ చెప్పుకొచ్చాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన వామప్ మ్యాచ్‌లో టీమిండియా విరాట్ కోహ్లీ లేకుండానే బరిలోకి దిగింది. సంజూ శాంసన్‌తో కలిసి రోహిత్ శర్మ ఓపెనింగ్ చేశాడు. అయితే ఈ ఇద్దరూ దారుణంగా విఫలమయ్యారు. విరాట్ కోహ్లీ గైర్హాజరీ నేపథ్యంలోనే సంజూ శాంసన్‌ను రోహిత్‌కు జతగా ఓపెనింగ్ చేయించారని వసీం జాఫర్ అభిప్రాయపడ్డాడు. ఈ వామప్ మ్యాచ్‌లో రిషభ్ పంత్ అద్భుత హాఫ్ సెంచరీతో చెలరేగడంతో టీమిండియా విజయం సాధించింది. గ్రూప్-ఏలో భాగంగా టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఇద్దరు పేసర్లు, ఓ స్పెషలిస్ట్ స్పిన్నర్‌తో పాటు ముగ్గురు ఆల్‌రౌండర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం దక్కనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనున్నాడు. పేస్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే బరిలోకి దిగనున్నారు. ఆదివారం పాకిస్థాన్‌తో జరిగే హైఓల్టేజ్ మ్యాచ్‌లో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది.

# భారత్‌కో న్యాయం..మాకో న్యాయమా?



టీ20 వరల్డ్ కప్-2024 గ్రూప్ స్టేజ్‌లో తమ జట్టు ఆడే నాలుగు మ్యాచ్‌లు భిన్నమైన నాలుగు వేదికల్లో ఆడేట్లుగా షెడ్యూల్‌ను సిద్ధం చేశారని శ్రీలంక స్పిన్నర్ తీక్షణ అన్నాడు. కొన్ని జట్లకు మాత్రం అన్ని మ్యాచ్‌లు ఒకే వేదికగా నిర్వహిస్తున్నారని భారత్ గురించి తీక్షణ పరోక్షంగా ప్రస్తావించాడు. ఇది చాలా అన్యాయమని అన్నాడు. అంతేగాక తమ జట్టు బస చేయడానికి ఇచ్చిన హొటల్ నుంచి మైదానానికి రావడానికి సుమారు గంట 40 నిమిషాల సమయం పడుతుందని నిర్వాహకులపై మండిపడ్డాడు. కొన్ని జట్లకు మాత్రం 15 నిమిషాల్లోనే స్టేడియానికి వచ్చేలా ఏర్పాట్లు చేశారని, ఇది తీవ్ర అన్యాయమని ఆరోపించాడు. ఇక దక్షిణాఫ్రికాతో మ్యాచ్ కోసం న్యూయార్క్‌కు వచ్చే క్రమంలో విమానశ్రయంలోనే తమ ఆటగాళ్లంతా ఎనిమిది గంటలు వేచి చూసిన పరిస్థితి తలెత్తిందని పేర్కొన్నాడు. ఈ ప్రపంచకప్‌లో మునపెన్నడూ లేని విధంగా ఇరవై దేశాలు బరిలోకి దిగాయి. ఈ మెగాటోర్నీ కోసం అమెరికా, వెస్టిండీస్ ఉమ్మడిగా ఆతిథ్యం ఇస్తుంది. కాగా, ఇరవై దేశాలను అయిదు దేశాల చొప్పున నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ స్టేజ్‌లో ఒక జట్టు తమ గ్రూప్‌లోని ఇతర జట్లతో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. అయితే టోర్నీలో శ్రీలంక, నెదర్లాండ్స్ మాత్రమే నాలుగు మ్యాచ్‌లను భిన్నమైన వేదికలపై ఆడేలా ఐసీసీ షెడ్యూల్‌ను రూపొందించింది. మరోవైపు గ్రూప్ స్టేజ్‌లో భారత్, దక్షిణాఫ్రికా ఒకే వేదికగా మూడు మ్యాచ్‌లు ఆడనుంది. ఒక మ్యాచ్ మాత్రమే మరో వేదికగా తలపడనుంది. అయితే దక్షిణాఫ్రికాతో మ్యాచ్ ముగిసిన అనంతరం శ్రీలంక బౌలర్ తీక్షణ తమ షెడ్యూల్ గురించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. గ్రూప్-డీలో సౌతాఫ్రికా, లంకతో పాటు బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, నేపాల్ ఉన్నాయి. అయితే తాను షెడ్యూల్ గురించి ప్రస్తావించడానికి గల కారణాలను తీక్షణ వివరించాడు. ఈ ఏడాది మ్యాచ్ వేదికలను మార్చలేరని, కానీ భవిష్యత్‌లో అయినా ఇలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండేలా చర్చలు తీసుకోవాలని తెలిపాడు. కాగా, న్యూయార్క్‌లో నాసా కంట్రీ స్టేడియంలో సోమవారం జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో శ్రీలంక ఆరు వికెట్ల తేడాతో ఘోరపరాజయాన్ని చవిచూసింది.

# బజ్‌రంగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేత



స్టార్ రెజ్లర్ బజ్‌రంగ్ పూనియాపై జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) విధించిన సస్పెన్షన్‌ను నాడా క్రమశిక్షణ సంఘం (ఏడీడీపీ) తాత్కాలికంగా ఎత్తివేసింది. నాడా తదుపరి నోటీసులు ఇచ్చేవరకు బజరంగ్‌పై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్టు సోమవారం ప్రకటించింది. అసలేం జరిగిదంటే.. మార్చి 10న సోనెపట్‌లో ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్స్ కోసం నిర్వహించిన ట్రయల్స్‌లో బజ్‌రంగ్ సెమీఫైనల్లో ఓటమిపాలయ్యాడు. అనంతరం అతను డోపింగ్ పరీక్షకు శాంపిల్ ఇవ్వకుండానే వెళ్లిపోయాడు. ఈ విషయమై కన్నెర్ర చేసిన నాడా బజ్‌రంగ్‌పై తాత్కాలిక సస్పెన్షన్ వేటు విధించింది. అయితే డోపింగ్ టెస్టుకు శాంపిల్స్ ఇవ్వడానికి తానెప్పుడూ తిరస్కరించలేదని బజ్‌రంగ్ పునియా ఏడీడీపీకి వివరణ ఇచ్చాడు. పరీక్షల కోసం నాడా అధికారులు గడువు దాటిన కిట్‌లను వాడడంతోనే యూరిన్ శాంపిల్ ఇచ్చేందుకు నిరాకరించానంటూ తెలిపాడు. అసలు ఎక్స్‌పైరీ అయిన కిట్‌లను ఎందుకు వాడుతున్నారని ప్రశ్నించానని, కానీ నాడా ఇప్పటికీ సమాధానం ఇవ్వలేదని ఏడీడీపీతో పేర్కొన్నాడు. బజరంగ్ పునియా వివరణతో ఏడీడీపీ కీలక ఆదేశాలు జారీ చేసింది. నాడా తదుపరి నోటీసులు ఇచ్చేదాకా బజ్‌రంగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేస్తున్నట్టు ఏడీడీపీ తెలిపింది. కాగా, బజరంగ్ పునియా 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలిచిన విషయం తెలిసిందే. 65 కేజీల విభాగంలో ఫ్రీస్టైల్‌లో మెడల్ సాధించాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com